


www.tharanam.net

# తరణం

THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526


**తరణం శుభమస్తు**

**మంగళవారం** అక్టోబర్ 22, 2024

శ్రీ క్రోధి నామ సంవత్సరందక్షిణాయణం –

శరదృతువుఆశ్వయుజ మాసం – బహళ పక్షం

తిథి: షష్టి మ.1.29వారం:మంగళవారం(భౌమవాసరే)

నక్షత్రం: ఆరుద్రదుర్ముహూర్తము:08.20 – 09.06

అమృతకాలం:రా.7.44 – 09.19

రాహుకాలం:మ.2.55- 4.19

యమగండ/కేతుకాలం:ఉ9.06 – 10.33

సర్వేజనా సుఖినో భవంతు –శుభమస్తు

వి మల్లికార్జున స్వామి


సంపుటి : 09 సంచిక : 46 వైఎస్ఆర్/కడప | మంగళవారం, 22 అక్టోబర్ 2024 | ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి | పేజీలు :08 | వెల: రూ. 4.00

Vol : 09 Issue : 46 YSR/KADAPA | Tuesday, 22 October 2024 | Editor. Neelam .Anjaneya Reddy | Pages:08 | Rs. 4.00


## ఏ ప్రగతి జరగాలన్నా పోలీసులే కీలకం

**సీఎం చంద్రబాబు**



విజయవాడ: అక్టోబర్ 21. (తరణం బ్యూరో) విధి నిర్వహణలో చాలా మంది పోలీసులు ప్రాణాలు విడిచి ప్రజల హృదయాల్లో త్యాగధనులుగా నిలిచారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అన్నింటికంటే పోలీసు శాఖ అత్యంత కీలకమని చెప్పారు.పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు."ఏ ప్రగతి జరగాలన్నా పోలీసులే కీలకం. ప్రజల ప్రాణాలు, ఆస్తులు కాపాడేందుకు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారు. అహర్నిశలు శ్రమిస్తున్న పోలీసులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. ఉమ్మడి రాష్ట్రంలో నక్సలిజాన్ని ఉక్కుపాదంతో అణచివేశారు. ఫ్యాక్షనిజం, రౌడీల ఆట కట్టించారు. శాంతిభద్రతలను కాపాడటంలో ఏమాత్రం రాజీలేదు. పోలీసుల సంక్షేమం మా ప్రభుత్వం బాధ్యత. పటిష్ఠ యంత్రాంగంగా తయారు చేయడం మా కర్తవ్యం. రాష్ట్ర విభజన తర్వాత పోలీసు వ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చాం. వాహనాలతో పాటు పరికరాలు, సాంకేతిక సౌకర్యం కల్పించాం. ఏపీ పోలీసు అంటే దేశంలోనే మోడల్‌గా తీర్చిదిద్దాలని ముందుకెళ్లాం. 2014–2019 మధ్య రూ.600 కోట్లు ఖర్చు చేశాం. కొత్తగా వాహనాల కోసం రూ.150కోట్లు వెచ్చించాం. పోలీసు కార్యాలయాల మరమ్మతులు, నిర్వహణకు రూ.60కోట్లు ఖర్చుపెట్టాం. రూ.27కోట్లతో ఏపీఎఫ్ఎస్ఎల్ ఎక్విప్‌మెంట్ కొనుగోలు చేశాం. పోలీసు సంక్షేమానికి రూ.55 కోట్లు కేటాయించాం

# కాశీ.. ఇక ఆరోగ్య సంరక్షణ కేంద్రం

**రాకేశ్ ఝున్‌ఝున్‌వాలా-శంకర**

**కంటి ఆసుపత్రి ప్రారంభోత్సవంలో ప్రధాని**

వారణాసి (యూపీ): అక్టోబర్ 21. (తరణం బ్యూరో)తూర్పు ఉత్తర్‌ప్రదేశ్‌ను గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయని.. దీర్ఘకాలంగా ఆధ్యాత్మిక కేంద్రంగా ఉన్న కాశీ నగరం ఇకపై ఆరోగ్య సంరక్షణకు పెద్ద కేంద్రంగాఆవిర్భవించనుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వారణాసిలో కంచి మఠం ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాకేశ్ ఝున్‌ఝున్‌వాలా – శంకర కంటి ఆసుపత్రిని ఆదివారం ప్రధాని ప్రారంభించారు. ముందుగా వేదికపై ఉన్న కంచి శంకరాచార్య శంకర విజయేంద్ర సరస్వతికి మోదీ నమస్కరించారు. ఆ తర్వాత ఆయన మాట్లాడుతూ.. తన మిత్రుడు, భారతదేశ ప్రసిద్ధ పెట్టుబడిదారుల్లో ఒకరైన రాకేశ్ ఝున్‌ఝున్‌వాలా పేరును కంటి ఆసుపత్రికి పెట్టడంపై హర్షం వ్యక్తం చేశారు. గత పదేళ్లలో కాశీతోపాటు పూర్వాంచల్ ప్రాంతమంతా అపూర్వ స్థాయిలో వైద్య సదుపాయాలను తాము విస్తరించామని తెలిపారు. కార్యక్రమంలో శంకర విజయేంద్ర సరస్వతి మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వానికి భగవంతుని ఆశీస్సులు ఉన్నాయంటూ, 'ఎన్‌డీఏ' అంటే నరేంద్ర దామోదర్‌దాస్ కా అనుశాసన్ (నియంత్రణ) అన్నారు. దేశంలో కంచి మఠం ఆధ్వర్యంలో ప్రారంభించిన 17వ ఆసుపత్రి ఇది. ఈ కార్యక్రమం అనంతరం వారణాసిలోని సిగ్రా స్పోర్ట్స్ కాంప్లెక్సు నుంచి రూ.6,700 కోట్ల అభివృద్ధి పనులకు మోదీ శ్రీకారం చుట్టారు.బాగ్‌డోగ్రా




విమానాశ్రయ విస్తరణకు శంకుస్థాపనపశ్చిమబెంగాల్‌లోని సిలీగుడీ సమీప బాగ్‌డోగ్రా విమానాశ్రయ విస్తరణ పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. రూ.1,550 కోట్ల నిధులతో చేపట్టనున్న ఈ పనులకు వారణాసి సభ నుంచే వర్చువల్‌గా ప్రధాని పచ్చజెండా ఊపారు.

## జమ్మూకశ్మీర్ ఉగ్రదాడి వెనుక లష్కరే తోయిబా అనుబంధ శాఖ ప్రమేయం

శ్రీనగర్: అక్టోబర్ 21. (తరణం బ్యూరో)జమ్మూకశ్మీర్‌లోని గాందర్‌బల్ జిల్లాలో ఉగ్రవాదులు జరిపిన దాడి వెనుక లష్కరే తోయిబా అనుబంధ శాఖ ప్రమేయం ఉన్నట్లుగా ఇంటెలిజెన్స్ వర్గాలు పేర్కొంటున్నాయి.'ది రెసిస్టన్స్ ఫ్రంట్'(టీఆర్‌ఎఫ్) ఉగ్రదాడికి పాల్పడినట్లుగా పలు స్థానిక మీడియాల్లో కథనాలు వెలువడుతున్నాయి. టీఆర్‌ఎఫ్ చీఫ్ షేక్ సజ్జద్ గుల్ ఈ దాడికి సూత్రధారి అని..అతడి ఆదేశానుసారం ఉగ్రవాదులు కశ్మీరీ, కశ్మీరేతరులను లక్ష్యంగా చేసుకుని ప్రణాళిక అమలు చేసినట్లుగా అధికారులు పేర్కొన్నారు.గాందర్‌బల్ జిల్లాలోని గుండ్ వద్ద శ్రీనగర్ – లేహ్ జాతీయ రహదారిలో సొరంగ నిర్మాణపనులు చేస్తున్న ప్రయివేటు కంపెనీ కార్మికుల కోసం తాత్కాలిక ఆవాసాలు ఏర్పాటు చేసింది. ఆదివారం సాయంత్రం కార్మికులు, సిబ్బంది పనులు ముగించుకొని తమ ఇళ్లకు వచ్చిన సమయంలో ఇద్దరు ఉగ్రవాదులు వారిపై కాల్పులకు తెగబడ్డారు. కాల్పులలో ఓ వైద్యుడు, ఆరుగురు కార్మికులు మృతిచెందగా, మరో అయిదుగురు గాయపడ్డారు. ఈ దాడిని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తీవ్రంగా ఖండించారు. కేంద్ర హోం మంత్రి అమిత్



షా ఘటనపై స్పందిస్తు దాడికి బాధ్యులైన ఉగ్రవాదులను విడిచిపెట్టబోమని పేర్కొన్నారు. కాగా ఇటీవల షోపియాన్ జిల్లాలో ఉగ్రవాదులు చేసిన దాడిలో బిహార్‌కు చెందిన వలస కార్మికుడు ప్రాణాలు కోల్పోయాడు.

## ప్రపంచానికి ఆశాకిరణంలా భారత్

**ప్రధాని మోదీ**



ఇంటర్నెట్‌డెస్క్: అక్టోబర్ 21 (తరణం బ్యూరో)ప్రపంచం మొత్తం కొవిడ్, యుద్ధాలు, ఆర్థిక సంక్షోభాలతో ఇబ్బంది పడుతున్న వేళ కూడా మన దేశంలో 'భారత్ శతాబ్ది' గురించి ఆలోచిస్తున్నారని ప్రధాని మోదీ అన్నారు.ఆయన 'ది ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్'లో ప్రారంభోపన్యాసం చేశారు. ప్రపంచానికి భారత్ ఆశాకిరణంలా కనిపిస్తోందన్నారు. దేశం ప్రతి రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతోందని అభివర్ణించారు. "మా ప్రభుత్వం ఇప్పటికే 125 రోజులు పూర్తి చేసుకొంది. ఈ కాలంలో మా ప్రభుత్వ అనుభవాన్ని మీతో పంచుకుంటాను. పేదలకు 3 కోట్ల కొత్త పక్కా గృహాలు ఇచ్చాం. రూ.9 లక్షల కోట్ల ఇన్ఫ్రా ప్రాజెక్టులపై పని మొదలైంది. 15 వందేభారత్ రైళ్లు ప్రారంభించాం. 8 కొత్త ఎయిర్ పోర్టుల పనికి శ్రీకారం చుట్టాం. యువతకు రూ.2లక్షల కోట్ల రూపాయల ప్యాకేజీ ఇచ్చాం. రైతుల ఖాతాల్లో రూ.21 వేల కోట్లను బదిలీ చేశాం. 70 ఏళ్లు దాటిన వృద్ధులకు ఉచిత వైద్యానికి ఏర్పాట్లు చేశాం. 5 లక్షల ఇళ్లలో రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలు ఏర్పాటు చేశాం. స్టాక్‌మార్కెట్ సూచీల్లో దాదాపు 7 శాతం వృద్ధి నమోదైంది. విదేశీ మారకద్రవ్యం 700 బిలియన్ డాలర్లను దాటేసింది. నేను కేవలం 125 రోజుల్లో జరిగిందే చెబుతున్నాను. ఈ కాలంలో భారత్‌లో ప్రపంచం మూడు విషయాలు చర్చించడానికి వచ్చింది. టెలికామ్–డిజిటల్ ఫ్యూచర్‌పై అంతర్జాతీయ అసెంబ్లీ జరిగింది. గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్టివల్ నిర్వహించారు. గ్లోబల్ సెమీకండెక్టర్ ఎకోసిస్టమ్‌పై సదస్సు జరిగింది. ఇవి భారత్ దిశ.. ప్రపంచం ఆశను తెలియజేస్తున్నాయి. ప్రపంచ భవిష్యత్తును భారత్ నిర్ణయిస్తుంది. మా ప్రభుత్వ మూడో విడత పాలనతో రేటింగ్ ఏజెన్సీలు దేశ వృద్ధిరేటును గణనీయంగా పెంచాయి" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## అమరులైన కానిస్టేబుల్, ఏఎస్సై కుటుంబాలకు రూ.కోటి పరిహారం

**: సీఎం రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్: అక్టోబర్ 21 (తరణం బ్యూరో)శాంతి భద్రతలు, నిఘా విషయంలో తెలంగాణ పోలీసుల పాత్ర కీలకమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని గోషామహల్ స్టేడియంలో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.దేశ భద్రత, ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర ఎనలేనిదన్నారు. అమరులైన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. విధి నిర్వహణలో మరణించిన అధికారులను గుర్తు చేసుకోవడం అందరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు. అమరులైన కానిస్టేబుల్, ఏఎస్సై కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అమరులైన ఎస్సై, సీఐ కుటుంబాలకు రూ.కోటి 25 లక్షలు.. డీఎస్పీ, ఏఎస్పీ కుటుంబాలకు రూ.కోటి 50 లక్షలు.. ఎస్పీ, ఐపీఎస్ కుటుంబాలకు రూ.2 కోట్ల పరిహారం ఇస్తామన్నారు. శాశ్వత అంగవైకల్యం పొందిన పోలీసులకు పరిహారం ఇస్తామని ప్రకటించారు."పోలీసు సిబ్బంది పట్ల నాకు ప్రత్యేక అభిమానం ఉంది. పోలీసులు, వారి కుటుంబాలు ఆత్మగౌరవంతో జీవించాలి. ఎవరి ముందో చేయి చాచే పరిస్థితి తెచ్చుకోవద్దని కోరుతున్నా. విమర్శలకు అవకాశం ఇవ్వొద్దని కోరుతున్నా. విధి నిర్వహణలో పోలీసులకు ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకుంటాం. వారి ఖర్చులు, ఇతర ఏర్పాట్లకు నిధులు కేటాయిస్తాం. నేరగాళ్లు సరికొత్త విధానాలతో ముందుకొస్తున్నారు. పెరుగుతున్న ఆధునిక సాంకేతికత ద్వారా నేరాలు చేస్తున్నారు.తెలంగాణ పోలీసుల విధానాలను ఇతర రాష్ట్రాలు పాటిస్తున్నాయి. మన ఫోరెన్సిక్ ల్యాబ్ అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోంది. మన సైబర్ క్రైమ్ విభాగం దేశంలోనే గొప్పదని కేంద్ర హోంశాఖ అభినందించింది. ఇవాళ డ్రగ్స్ మహమ్మారి యువతను పట్టిపీడిస్తోంది. డ్రగ్స్ వల్ల పంజాబ్



అనేక కష్టాలు ఎదుర్కొంటోంది. మాదకద్రవ్యాల వినియోగం రాష్ట్రంలో క్రమంగా పెరుగుతోంది. వీటి నివారణకు రాష్ట్రంలో టీజీన్యాబ్‌ను ఏర్పాటు చేశాం. ఏఐ పరిజ్ఞానంతో ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించేవారిని గుర్తిస్తున్నాం. నేరస్థులను కఠినంగా శిక్షించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. శాంతిభద్రతలను చేతుల్లోకి తీసుకోవద్దని ప్రజలను కోరుతున్నాం. వివిధ పండుగలు ప్రశాంతంగా జరుపుకోవడంలో పోలీసుల సేవలు మరచిపోలేము. జీతం కోసం వారు పనిచేయడం లేదు. బాధ్యతాయుతంగా భావించి సేవలు అందిస్తున్నారు" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

## వయనాడ్ ఉపఎన్నిక.. ప్రియాంకకు మద్దతుగా సోనియా ప్రచారం

తిరువనంతపురం: అక్టోబర్ 21. (తరణం బ్యూరో)కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ వయనాడ్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. తొలిసారి ప్రత్యక్ష రాజకీయాల్లో తలపడుతోన్న ప్రియాంకకు మద్దతుగా ఆమె తల్లి, కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ వయనాడ్‌లో ప్రచారం చేయనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ.. చాలా ఏళ్ల తర్వాత కేరళలో పర్యటించనున్నారు. అక్టోబర్ 22న రాహుల్, ప్రియాంకతో కలిసి ఆమె రోడ్‌షోలో పాల్గొననున్నట్లు రాష్ట్ర కాంగ్రెస్ పేర్కొంది. కేరళలో పాలక్కాడ్, చెలక్కర అసెంబ్లీ స్థానాలతోపాటు వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నిక నవంబర్ 13న జరగనుంది. నవంబర్ 23న ఫలితాలు వెల్లడి కానున్నాయి.2019 లోక్‌సభ ఎన్నికల్లో సీపీఐ నేత పీపీ సునీర్‌పై 4.3లక్షల మెజార్టీతో రాహుల్ గాంధీ విజయం సాధించారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్ నుంచి పోటీ చేసిన రాహుల్ గాంధీ.. సీపీఐ నాయకురాలు అన్నీ రాజాపై 3.6లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రాహుల్ రాజీనామాతో జరుగుతోన్న ఉప



ఎన్నికలో ప్రియాంకను ఐదు లక్షల మెజార్టీతో గెలిపిస్తామని రాష్ట్ర కాంగ్రెస్ ధీమా వ్యక్తం చేస్తోంది.

# మైనర్ బాలిక కేసులో ముద్దాయి అరెస్టు

### జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు




కడప అక్టోబర్ 21 (తరణం క్రైమ్ రిపోర్టర్)బద్వేల్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రొద్దుటూరు దస్తగిరమ్మ అనే 16 ఏళ్ల బాలికను దహనం చేసిన దారుణఘటనపై వైఎస్ఆర్ కడప జిల్లా పోలీసులు తక్షణ చర్యలు చేపట్టారు. ఈ విషాద సంఘటన 19 అక్టోబర్ 2024న, గోపవరం మండలం లొని  పి పి కుంట సమీపంలో, సెంచరీ ప్యానెల్ ఫ్యాక్టరీ ఎదురుగా వున్న అటవీ ప్రాంతంలో జరిగింది. ప్రాథమిక దర్యాప్తు ప్రకారం, బాధితురాలు బద్వేల్‌లోని బిజెఎస్ఆర్ కళాశాల విద్యార్థిని, ఆమెకు తమ ఇంటి ఎదురుగా వున్న 19 ఏళ్ల వయస్సున్న జక్కల విఘ్నేష్ తో ప్రేమ వ్యవహారం వుండినది. అయితే సుమారు 6 నెలల క్రితం అతడు మరో మహిళను వివాహం చేసుకున్నాడని, సంఘటన జరిగిన రోజు ఉదయం దస్తగిరమ్మను రహస్యంగా పి.  పి. కుంట సమీప అటవీ ప్రాంతంలో రహస్యముగా కలుసుకోవాలని  ఆమెను అక్కడకు వచ్చేటట్లు చేసి, ఆమెతో కలసి సెంచరీ ఫ్యాక్టరీ సమీపంలోని అడవిలోకి తీసుకొని వెళ్ళాడు.  అక్కడ విఘ్నేశ్ ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డారు. అనంతరం ఆమెపై పెట్రోల్ పోసి నిప్పంటించి అక్కడినుండి పారిపోయాడు. తరువాత ఆమె పోలీసుల సహాయంతో బద్వేలు ఆస్పత్రికి వచ్చి అక్కడినుండి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, కడపకి రాబడి, బర్న్ వార్డులో చికిత్స పొందుతూ కొలుకోలేక 20.10.2024 ఉదయం 00.38 గంటలకు మరణించినది.    ఘటన జరిగినప్పటి నుంచి పరారీలో ఉన్న నిందితుడిని త్వరితగతిన అరెస్టు చేసేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. నిందితుడిని కడప పోలీసులు ఈరోజు విజయవంతంగా పట్టుకున్నారు. నిందితులను త్వరితగతిన అరెస్టు చేయడానికి కృషి చేసిన కడప పోలీసుల సత్వర మరియు సమర్థవంతమైన చర్యకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అభినందించారు. నిందితులకు వ్యతిరేకంగా దృఢమైన సాక్ష్యాలను సేకరించేందుకు బద్వేల్ రూరల్ పోలీసుల నేతృత్వంలోని విచారణ శాస్త్రీయ మార్గాల్లో నిర్వహించబడుతుంది. 19.10.2024 తేదీ  పెట్రోల్ బంక్ వద్ద నిందితుడు ఉన్నట్లు నిర్ధారించే సీసీటీవీ ఫుటేజీతో సహ క్లిష్టమైన శాస్త్రీయ ఆధారాలను పోలీసులు కనుగొన్నారు. నేర స్థలంలో నిందితుడు నేరానికి ఉపయోగించిన పెట్రోల్ బాటిల్, మరియు ఇతర ఫోరెన్సిక్ సాక్ష్యాలను సేకరించాడు. నిందితుడు జక్కల విఘ్నేష్ పథకం ప్రకారం నేరానికి పాల్పడ్డాడని విచారణలో తేలింది. పథకం ప్రకారం అతడు తన మొబైల్ వుపయోగించకుండా కడపలోనే వుంచి, తన  భార్య మొబైల్ ఫోన్ మాత్రేమే వాడినట్లు గుర్తించారు. తన బార్య మొబైల్ ఫోన్ లోని కాల్ డేటా, తనను గుర్తించకుండా  ఉండేందుకు తొలగించినట్లుగా గుర్తించడం జరిగింది.  అరెస్టు వివరాలు20.10.2024న మధ్యాహ్నం 12.00 గంటల సమయంలో జక్కల విఘ్నేష్, వయసు: 19 సంవత్సరాలు, తండ్రి చంద్రశేఖర్,  రామాంజనేయనగర్, బద్వేల్, (ప్రస్తుతం కడప ఒంశాంతి నగర్ లో వుంటున్న) అను నిందితుడిని కడప నగర శివార్లలోని డిటిసి సమీపంలో  బద్వేల్ రూరల్ సి. ఐ. తన సిబ్బందితో కలసి అరెస్టు చేశారు.   విచారణ  సమయంలో,  మృతురాలు తనను పెళ్లి చేసుకోవాలని తరచుగా కోరుతున్నందున, ఆమె నుండి వస్తున్న ఒత్తిడి నుండి తప్పించుకోవడానికి,  ఒక ముందస్తు ప్రణాళికతో అతను మృతురాలిని పి.పి. కుంటకు రావాలని కోరినట్లు అతను వెల్లడించాడు. ఆమెను కలిసేందుకు కడప నుంచి బద్వేల్‌కు బైక్ పై వస్తూ  దారిలో అలంఖాన్‌పల్లి సమీపంలోని ఓ పెట్రోల్ బంక్‌లో తన బైక్ కు పెట్రోల్ పట్టించుకోని, తరువాత తన బైక్ ట్యాంక్ పైపు నుండి, ఒక బాటిల్‌లోకి  పెట్రోలు పట్టుకుని, దానిని తన బ్యాగ్‌లో పెట్టుకొని ఆమెను కలుసుకుని ఇద్దరూ కలసి పీపీ కుంట సమీపంలోని అడవిలోకి వెళ్లారు. అక్కడ ఆమెతో శారీరకంగా కలిసిన తర్వాత, ఆమె తన వివాహం గురించి అడగడంతో, వారి మధ్య వాగ్వాదం జరిగింది. అంతట ఉదయం 9.00 గంటల సమయంలో అతను ఆమె గొంతు నొక్కి కిందకు నెట్టాడు, ఆమె కింద పడి స్పృహ కోల్పోగా, నిందితుడు తాను తెచ్చుకున్న బాటిల్  లోని పెట్రోల్ ఆమెపై  పోసి నిప్పంటించి, మంటలు రేగిన తర్వాత అతడు ఘటనా స్థలం నుంచి రోడ్డుపైకి వచ్చి ఆటోలో పరారయ్యాడు.   నేరం జరిగిన ప్రదేశంలో నిందితుడు మరియు మృతురాలి బట్టలు, మృతురాలి తరగతి పుస్తకాలు వున్న ఆమె బ్యాగు, సగం కాలిన ఒక ఖాళీ పెట్రోల్ బాటిల్, సంఘటనా స్థలంలో నిందితుడు తాగి పడేసిన సిగరెట్ పీక ఒకటి, మృతురాలి కాలిన బట్టల బూడిద, నేరం జరిగిన ప్రదేశంలో కనుగొని పోలీసు వారు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని కోర్టు ముందు హాజరు పరుస్తున్నారు. సత్వర న్యాయం కోసం ప్రత్యేక కోర్టు

క్రూరమైన నేరాల యొక్క బాధితులకు న్యాయం జరిగేలా ప్రభుత్వ నిబద్ధతకు అనుగుణంగా, ఈ కేసు లైంగిక వేధింపుల కేసుల్లో త్వరితగతిన విచారణ కోసం ఇటీవల ప్రకటించిన ప్రత్యేక కోర్టుకు సిఫార్సు చేయబడుతుంది. నిందితులకు త్వరితగతిన శిక్ష పడేలా సాక్ష్యాధారాలను సేకరించేందుకు పోలీసులు కసరత్తు చేస్తున్నారు.

# డయల్ 100, 112 సేవలను సద్వినియోగం చేసుకోండి

### జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు




కడప అక్టోబర్ 21 (తరణం క్రైమ్ రిపోర్టర్) జిల్లాలో పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్లయిన డయల్ 100, 112 సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవ లని జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు  ఒక ప్రకటనలో తెలిపారు. సోషల్ మీడియా లో పై నెంబర్లు పనిచేయడం లేదంటూ వస్తున్న వార్తలు అవాస్తవమని, రెండు పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్లు యధావిధిగా పనిచేస్తున్నాయని ఎస్.పి  తెలిపారు.

# భక్తులు తో కిటకిటలాడిన గంగమ్మ ఆలయం



లక్కిరెడ్డిపల్లే, అక్టోబర్ 21 తరణం విలేఖరిమండలంలోగంగమ్మ దేవత  వర్షాలు కురిపించి రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండేలా కరుణించి కాపాడు తల్లి అంటూ ఆదివారం గంగమ్మ దేవత కి  వేలాది మంది భక్తులు బోనాలు సమర్పించి,తలనీలాలు అర్పించారు.కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవత ఆలయం కి  భక్తులు తరలి రావడంతో క్యులైన్ లలో అమ్మ వారి దర్శనం కొరకు భక్తులు వేచి ఉన్నారు.భక్తులకు తాగునీరు ఇబ్బందులు తప్ప లేదు.ఆలయ ప్రాంగణం భక్తులతో రద్దీగా మారి చిన్న పాటి జాతరను తలపించింది.ఆలయ చైర్మన్ రెడేయ్య, ఆలయ ప్రత్యేక అధికారి శ్రీనివాసులు భక్తులకు సౌకర్యాలు కల్పించారు. చుట్టూ ప్రక్క ప్రాంతాల వారు కాకుండా , యితర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకోవడానికి వేలాది సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు.ఆలయ పూజారులు  చెల్లు వంశీయులు భక్తులకు అమ్మవారి దర్శనాన్ని కల్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఆని మేటర్ షేక్ షబానా కిహైకోర్టులో అనుకూల తీర్పు

లక్కిరెడ్డిపల్లి అక్టోబర్ 21 తరణం విలేఖరిలక్కిరెడ్డిపల్లె పంచాయతీలో నీ వివో 3 గా పనిచేస్తున్న షేక్ షబానా భర్త బాబ్జాన్ అని మేటర్గా పనిచేస్తున్న ఉండేది అయితే సంబంధించిన శాఖ వారు రాజకీయ ఒత్తిల్లెడితో ఆమెను ఇటీవల నిధుల నుంచి తొలగించడంతో షేక్ షబానా హైకోర్టులో పిటిషన్ దరఖాస్తులు చేసినది వివరించిన హైకోర్టు న్యాయవాదులు ఆమెకు అనుకూలంగా తీర్పునిచ్చి అనీ మేటర్ గా కొనగించాలా నిధుల్లోకి తీసుకోవాలని సంబంధించిన వెలుగు శాఖ జిల్లా అధికారులు  ఉత్తీర్వులు జారీ చేశారు దీనితో షేక్ షబానా సంతోషం వ్యక్తం చేసినది హైకోర్టులో ఆశ్రయించిన వారికి కోర్టు అండగా ఉంటుందని కొట్టును ఆశ్రయించిన ఎవరికైనా న్యాయం జరుగుతుందని ఆమె ఈ సందర్భంగా తెలిపారు

# ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా దసరా వేడుకలు

### పురవీధుల్లో ఆటో ల ప్రదర్శన వన భోజనాలు
### చేనేత కార్మిక నాయకులు రామారావు
### కాలనీ పురం సహదేవ





మదనపల్లి అక్టోబర్  21, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి )శ్రీ చౌడేశ్వరి గుడి సర్కిల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా దసరా వేడుకలు నిర్వహించడం జరిగిందని చేనేత కార్మిక నాయకులు రామారావు కాలనీ పురం సహదేవ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక చౌడేశ్వరి ఆలయం వద్ద ఆటో స్టాండ్  నందు జరిగిన శ్రీ చౌడేశ్వరి గుడి  సర్కిల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన దసరా వేడుకలకు రామారావు కాలనీ పురం సహదేవ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆటో స్టాండ్ వద్ద ప్రత్యేకంగా పండుగ వేడుకలు నిర్వహించు కొన్నారు. ఆటో స్టాండ్ ఆటో లను రంగు రంగుల పూలతో అలకరించి, సంప్రదాయ బద్దంగా పూజలు నిర్వహించి స్థానిక ప్రజలకు మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం మయా బజార్, కదిరి రోడ్డు, చౌడేశ్వరి సర్కిల్ వీధి నుండి  చౌడేశ్వరి ఆలయం వరకు పురవీధుల్లో ప్రదర్శన గా నిర్వహించారు. అనంతరం ఆలయం ఎదుట ఆటో లను పార్కింగ్ చేసి బాణా సంచా కాల్చి అమ్మ వారికీ పూజలు నిర్వహించి వేడుకలు చేసుకొన్నారు. అదే విధంగా లాభాల గంగమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వన భోజనాల కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులంతా పాల్గొన్నారు. ఈ సందర్బంగా  పురం సహదేవ మాట్లాడుతూ ఆటో రధ చక్రాలు, ఆటో కార్మికుల జీవితాలు సంతోషం గా ముందుకు సాగాలంటే శ్రీ చౌడేశ్వరి  అమ్మవారి ఆశీస్సులు వారిపై ఎల్లవేళలా ఉండాలని ప్రార్థించా మన్నారు. ప్రయాణికుల ను  వారి గమ్యస్థానానికి సురక్షితంగా చేర్చడంలో ఆటో కార్మికులు మానవత్వాన్ని చాటే విధంగా సేవలందించాలని ఆకాంక్షించారు. చౌడేశ్వరి గుడి సర్కిల్ ఆటో యూనియన్ ప్రజలకు, ఆటో ప్రయాణికులకు అందిస్తున్న సేవలను అభినందించారు. స్నేహ పూర్వక వాతావరణం లో ప్రయాణికులతో మంచి సంబంధాలను కొనసాగిస్తూ రానించాలని కోరుతూ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఆటో యూనియన్ ప్రతినిధి మాట్లాడుతూ పురం సహదేవ ముఖ్య అతిథిగా  దసరా వేడుకలు పండుగ వాతావరణంలో నిర్వహించు కోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని సురక్షితంగా చేర్చుతూ సేవాభావంతో తాము ముందుకు సాగుతా మన్నారు. ఈ కార్యక్రమం లో యూనియన్ ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ఆలయానికి పెరుగుతున్న భక్తుల తాకిడి

### నెరవేరుతున్న భక్తుల  కోరికలు
### ఆలయ ధర్మ కర్తలు రాసపల్లి అనురాధ సుబ్రహ్మణ్యం



మదనపల్లి అక్టోబర్ 21, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) మదనపల్లి - నిమ్మనపల్లి మార్గం లో వశిష్ఠ స్కూల్ ఎదురుగా ఆర్ ఎస్ నగర్ నందు వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయ సందర్శన కు రోజు రోజు కు భక్తుల తాకిడి పెరుగుతూ వస్తోంది. తాము కోరుకొన్న కోరికలు నెరవేరుతున్నాయని ప్రగాఢ విశ్వాసాన్ని భక్తులు వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం ఆలయం లో విశేష పూజలు జరిగాయి. స్వామి వారి జన్మ నక్షత్రాన్ని పురస్క రించుకొని  ఆలయం లో ప్రత్యేక హెూమాలు, పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకొని పూజలు, హెూమాల్లో పాల్గొని స్వామి వారి కృపా కటాక్షానికి పాత్రులు అయ్యారు.  దింతో ఆలయం లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడంతో పాటు వేల్ మురుగ హరో హర అనే నినాదం మారు మారు మ్రోగింది. అర్చక స్వాములు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్బంగా ఆలయ ధర్మ కర్త రాచపల్లి సుబ్రహ్మణ్యం, వారి సతీమణి అనురాధ లు మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులు తీరని కోరికలను స్వామి వారికీ చెప్పుకొని భక్తి శ్రద్ద లతో మ్రొక్కుకోవడం వలన అవి నెరవేరడం జరుగుతుందని తెలిపారు.  ఆలయానికి వచ్చి స్వామి వారిని దర్శించు కొనే భక్తులే నిదర్శనం అన్నారు. అనేక మందికి దీర్ఘ కాలిక సమస్యలు పరిష్కారం కావడం జరిగిందని అలాంటి భక్తులు తిరిగి ఆలయం లో అభిషేకాలు, అన్నదాన వితరణ, ఆలయ అభివృద్ధి కి తోడ్పాటు నందించడంలో భాగస్వాములై  భక్తిని చాటుకోవడం జరుగు తొందని పేర్కొన్నారు. నేడు  స్వామివారికి అభిషేకము, ప్రత్యేక అలంకారం, హారతులు, గోపూజ జరగ నున్నాయిని తెలిపారు.

# అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్, అంగన్వాడి సెంటర్లను సందర్శించిన మాదంశెట్టి



(అనకాపల్లి. అక్టోబర్21,తరణం ప్రతినిధికొత్తూరు నర్సింగరావుపేట లో సోమవారం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్,అంగన్వాడి సెంటర్ లను 84 వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాదంశెట్టి నీలబాబు సందర్శించి అక్కడ డాక్టర్లు సిబ్బంది,అంగన్వాడి టీచర్లు సిబ్బందితో వారి పనితీరు విధులకు సిబ్బంది సకాలంలో వస్తున్నారా లేదా అనారోగ్య సమస్యలపై వచ్చే రోగులపట్ల మర్యాదపూర్వకంగా ఉండాలని వారిని అన్ని రకాలుగా ఆదుకోవాలని డాక్టర్లకి సిబ్బందికి సూచనలు చేశారు.అలాగే అంగన్వాడి స్కూల్లో విద్యార్థులు ఎంతమంది ఉన్నారు రోజు వస్తున్నారా లేదా సిబ్బందిని అడిగే తెలుసుకున్నారు. ప్రభుత్వపరంగా సౌకర్యాలు అందుతున్నాయా లేదా వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని మీకు అందుబాటులో ఉంటానని నీలబాబు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కసిరెడ్డి సత్యనారాయణ చూచుకొండ రమణ జి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జగన్ మోహన్ రాజు జన్మదిన వేడుకలు

-జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో
రాజంపేట నియోజకవర్గ అభివృద్ధి పనులు
- ఉన్నత అధికారులకు కలెక్టర్ ఆదేశాలు
ఇచ్చారన్న కొమర
- సుమారు ఎనిమిదిన్నర కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణము
- టిడిపి సీనియర్ నేత, కల్లుగీత కార్పొరేషన్
డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య





ఒంటిమిట్ట అక్టోబర్ 21 తరణం విలేఖరి రాజంపేట నియోజకవర్గ పార్లమెంట్ అధ్యక్షులు జమ్మర్తి జగన్ మోహన్ రాజు జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయం వెనుకవైపున మాజీ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ డైరెక్టర్, ఒంటిమిట్ట మండలం టిడిపి సీనియర్ నాయకులు కొమర వెంకట నరసయ్య ఆధ్వర్యంలో ఒంటిమిట్ట మండలంలోని తెలుగు తమ్ముళ్లు ఆదివారం ఘనంగా నిర్వహించారు. భారీగా బాణాసంచా పేలుస్తూ, కేక్ కట్ చేసి, ఒకరికి ఒకరు మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. రాజంపేట పట్టణ పార్లమెంటు కార్యాలయానికి ఒంటిమిట్ట తెలుగు తమ్ముళ్లు చేరుకొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు కొమర వెంకట నరసయ్య మాట్లాడుతూ చమ్మర్తి జగన్ మోహన్ రాజు ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉన్నతమైన కీర్తిని పొందాలని అన్నారు. రాజంపేట నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పార్లమెంట్ అధ్యక్షులు చమ్మర్తి జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారని, ఈ నేపథ్యంలోనే పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా హత్యరాలలో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి భూమి పూజలు నిర్వహించారని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఒంటిమిట్ట మండల ప్రజలు త్రాగునీటికి, సాగునీటికి ఇబ్బందులు పడ్డారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రాగానే ఒంటిమిట్ట చెరువుకు పంపింగ్ స్కీము కు మరమ్మత్తులను చేపట్టి, ఒంటిమిట్ట చెరువుకు నీటినివిడుదల చేయడానికి చెమ్మర్తి ఎంతో కృషి చేశారని అన్నారు. రాజంపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి అహర్నిశల కృషి చేస్తున్నారని అన్నారు. రాజంపేట నియోజకవర్గం లోని ఆరు మండలాలలో ఎనిమిదిన్నర కోట్ల రూపాయల వ్యయంతో సిమెంట్ రోడ్ల నిర్మాణం పనులు జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలోనే నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు. ఒంటిమిట్ట మండలంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలకు, మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన చేయూతనిచ్చారని అన్నారు. అన్ని రకాల నాయకులను ఒక తాటిపై నడిపించడానికి రాజంపేట నియోజకవర్గ అభివృద్ధికి తోరపడుతూ ఉన్నారని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా కార్యకర్తలను సమలికృతం చేసే పనిలో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్, రఘురామిరెడ్డి, లాయర్ రామదాసు, లాయర్ ఆదినారాయణ రావు, మోదుగుల నరసింహులు, కృష్ణయ్య, ఈశ్వరయ్య, బాలమనయ్య, మామిళ్ళ శ్రీహరి, రమణ, చాంద్ భాషా, మౌలాలి ఒంటిమిట్ట మండలానికి చెందినటిడిపి నేతలు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# కనువిప్పు లఘు చిత్రం దర్శకులు ఎడిటర్ లకు సన్మానం



మదనపల్లి అక్టోబర్ 21, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :కనువిప్పు లఘు చిత్రం దర్శకులు రాజా అశ్వర్థ, ఎడిటర్ రాజ్ కుమార్ లను శనివారం సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఎన్.ముని గోపాల కృష్ణ, ఎపి స్టేట్ ప్రివిలేజ్ కమిటీ జీవిత సభ్యులు మరియు విశ్రాంత డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ధన లక్ష్మి లు ఇంజనీర్ రెడ్డి సందీప్ లతో కలసి వారి స్వగృహం నందు దుశ్యాలువ, పుష్ప గుచ్చం తో సన్మానించారు. ఈ సందర్భంగా ముని గోపాల కృష్ణ మాట్లాడుతూ కను విప్పు లఘు చిత్రానికి ఆంధ్రప్రదేశ్ తో పాటు దేశ వ్యాప్తంగా సీనియర్ సిటీజన్స్ ఖాన్ఫడరేషన్ నుండి మంచి స్పందన లభించిందని తెలిపారు. ఈ లఘు చిత్రం పెద్ద ల పట్ల బాధ్యత లేని పిల్లల కు కను విప్పు కలిగిస్తుందన్నారు. ఈ లఘు చిత్రం ప్రేక్షకులు ఆదరణ ను చుర గొనడానికి దర్శకులు రాజ, ఎడిటర్ రాజ్ కుమార్ లు చూపిన ప్రతిభను అభినందించారు. కనువిప్పు జాతీయ స్థాయి లో ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంటుందన్నారు.

# అక్రమాలకు పాల్పడిన మాజీ రిజిస్ట్రార్ ఈసీ సురేంద్రనాథ్ రెడ్డిను సస్పెండ్ చేయాలి

-విద్యాశాఖమంత్రి నారా లోకేష్ కు పిర్యాదు.




కడప , చిన్న చౌక్, అక్టోబరు-21-(తరణం విలేఖరి)-గత వైసిపి ప్రభుత్వంలో డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ ఫైన్ ఆర్ట్స్ మరియు యోగివేమన విశ్వవిద్యాలయాలలో తన రాజకీయ బలగంతో అక్రమపద్ధతిలో రిజిస్ట్రార్ గా కొనసాగిన ఈసి సురేంద్రనాథ్ రెడ్డి అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని, అతనిని సస్పెండ్ చేయాలని కోరుతూ ఆదివారం నాడు పిడియస్ యు ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు మెయిల్ ద్వారా వినతిపత్రం పంపారు.ఈ సందర్భంగా పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న మాట్లాడుతూ.. వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో రిజిస్ట్రార్ గా ఈసీ సురేంద్రనాథ్ రెడ్డి అక్రమ పద్ధతిలో కొనసాగాడని ప్రస్తుతం తిరిగి యోగివేమన విశ్వావిద్యాలయంలో ప్రొఫెసర్ గా కొనసాగుతున్నారని అన్నారు.ఆ సమయంలో వైఎస్సార్ ఆర్కిటెక్చర్ ఫైన్ ఆర్ట్స్ మరియు యోగివేమన విశ్వవిద్యాలయంలో ప్రధానంగా ఔట్ సోర్సింగ్ పోస్టులు ఎటువంటి రోస్టర్ నోటిఫికేషన్ పద్ధతి లేకుండా, ఇష్టానుసారంగా లక్షలాది రూపాయలు డబ్బులు తీసుకుని నాన్ టీచింగ్ మరియు డైలీ వేజెస్ పోస్టులు భర్తీ చేశారన్నారు. ఉమ్మడి జిల్లాలో చాలామంది నిరుద్యోగులు ఉన్నప్పటికీ ఇలా ఇష్టానుసారంగా వైసిపి ప్రభుత్వంలో భర్తీ చేశారని అదే విశ్వవిద్యాలయంలో కొనసాగుతున్న అప్పటి ఉపకులపతి ఆంజనేయ ప్రసాద్ పాత్రకూడా ఉందన్నారు.ఇదే మాదిరి యోగివేమన విశ్వవిద్యాలయంలోకూడా అక్రమపద్ధతిలో ఔట్ సోర్సింగ్ పోస్టు మంజూరు చేశారన్నారు. యోగివేమన విశ్వవిద్యాలయం మాజీ ఉప కులపతిలు సూర్య కళావతి,చింతా సుధాకర్,రిజిస్ట్రార్ లు వెంకటసుబ్బయ్య,విజయ రాఘవ ప్రసాద్ లు కూడా తీవ్ర అవినీతికి పాల్పడ్డారని అన్నారు.ఇవేకాక సురేంద్ర నాథ్ రెడ్డి ఎఎఫ్ యు లో నిధులు,విశ్వవిద్యాలయం అద్దె విషయంలోకూడా అక్రమాలకు పాల్పడ్డాడని తెలిపారు. ఈ విషయాలన్నీ ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పిడియస్ యు జిల్లా కార్యదర్శి జి.శ్రీనాథ్ యాదవ్,పిడియస్ యు నగర నాయకుడు మనోజ్ పాల్గొన్నారు.

# ఛత్తీసుగడ్ లోని ఐఈడి బ్లాస్ట్ లో పాపిరెడ్డి పల్లె జవాన్ మృతి

- దుర్భేద్య ప్రాంతంలో కూంబింగ్ కు వెళ్లిన (ఐటిబిపి) జవాన్లు మావోయిస్టు బాంబు పేలుల్లో అమరులయ్యారు
- పాపిరెడ్డి పల్లె మృతిని ఇంటివద్ద పోలీసు లాంచనలతో అంత్యక్రియలు



బ్రహ్మంగారి మఠం, అక్టోబర్ 21(తరణం విలేఖరి) :దేశ రక్షణలో తనవంతు భాగంగా దేశానికి సేవలు అందించడానికి మారుమూల ప్రాంతమైన బ్రహ్మంగారి మఠం మండలం పాపిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన కొడవటికంటి రాజేష్ చత్తీస్గడ్ లోని నారాయణపూర్ లో మావోయిస్టులు అమర్చిన ఐఈడి బ్లాస్ట్ కావడంతో (ఐటిబిపి) ఇండో టిబెటన్ బోర్డర్ పోలీసు జవాన్లు ఇద్దరు విరమరణం, మరో ఇద్దరు తీవ్ర గాయాల పాలు కావడం తెలిసిందే. అందులో రాజేష్ అనే జవాన్ పేద కుటుంబ నుంచి గత 15 సంవత్సరాల క్రితం చత్తీస్గడ్ లోని మీజాపూర్ ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటిబిపి) జవానుగా విధులు నిర్వహిస్తున్నారు. మావోయిస్టులు అమర్చిన ల్యాండ్ మైన్ పేలి మృతి చెందడం జరిగింది. దీంతో పాపిరెడ్డి పల్లె గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడు జవాన్ కు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

# జీవో 117 రద్దు తో ప్రభుత్వ పాఠశాల విద్యకు మహర్దశ

-ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపిన కడపజిల్లా టిఎన్ఎస్ఎఫ్.



కడప, చిన్న చౌక్, అక్టోబరు-21-(తరణం విలేఖరి)-వైసిపి ప్రభుత్వ హయాంలో పాఠశాల విద్యను అతలాకుతలం చేసిన జీవో 117ను రద్దుచేసి తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తిరుమలేష్ మాట్లాడుతూ గ్రామీణప్రాంత విద్యార్థులను ఇబ్బంది పెట్టేలా వైసిపి ప్రభుత్వం తీసుకవచ్చిన జీవో 117 విద్యార్థుల పాలిట శాపంగా మారిందని మండిపడ్డారు. వైసిపి పాలనలో చేసిన పాపాలను ప్రక్షాళనచేస్తూ నిర్వీర్యం చేసిన విద్యావ్యవస్థను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గాడిన పెడుతున్నారన్నారు. జగన్ రెడ్డి అవగాహన రాహిత్యం అనాలోచిత నిర్ణయాలతో తరగతులు విలీనం, టీచర్ల సర్దుబాటు, ప్రాథమిక స్థాయిలో 20 మందికి ఒక టీచర్ వంటి బుర్ర తక్కువ ఆలోచనలతో విద్యావ్యవస్థ సర్వనాశనమైందన్నారు. ఉపాధ్యాయులను మద్యం షాపులవద్ద కాపలా పెట్టడం, మరుగుదొడ్లను శుభ్రం చేయించడం వంటి పనులతో వారిని అవమానించిన నీచచరిత్ర జగన్ రెడ్డిదని తెలిపారు. నాడు ప్రాథమిక విద్య బలోపేతం కోసం ఒకటి నుండి ఐదవ తరగతి వరకు ఒకే చోట ఉండే విధానం ఉంటే జగన్ రెడ్డి తలా తోక లేని నిర్ణయాలతో 3,4,5 తరగతులను హైస్కూళ్ళలో కలిపిడ్రాప్ అవుట్స్ పెంచి పిల్లల పాలిట కంసమామగా మారారని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులుతెచ్చి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారుబాట వేసేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. 117 జీవో రద్దు నిర్ణయం తీసుకున్న మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఐ పై బాబు, బిల్లా నవీన్, ఫరీద్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# బొడ్డే సుబ్బానాయుడు కు ఘన నివాళులు

- అప్పుని కోల్పోయాం - చమ్మర్థి
- మంచి వ్యక్తిని కోల్పోయాం - బత్యాల
- టిడిపికి తీరని లోటు - మేడా



ఒంటిమిట్ట అక్టోబర్ 21 తరణం విలేఖరి ఒంటిమిట్ట కోదండ రామాలయం ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్, చింతరాజు పల్లి పంచాయతీ మాజీ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత బొడ్డే సుబ్బానాయుడు అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని కుటుంబ సభ్యులు స్వగ్రామమైన పత్రపల్లికి తీసుకొని వచ్చి దహన సంస్కరణలు నిర్వహించారు తెదేపా జిల్లా అధ్యక్షులు చమ్మర్థి జగన్ మోహన్ రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భత్యాల చెంగల రాయుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యే చొరవతో కట్టు కాలువకు నూతన శోభ

- స్పందించిన తెలుగు తమ్ముళ్ళు



మదనపల్లి అక్టోబర్ 21, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : మదనపల్లి గ్రామీణ మండలం,వేంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశాలతో బైగారి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో స్థానిక తెలుగుదేశం నాయకులు జెసిబితో కట్టు కాలువను శుభ్రం చేయించారు. పై భాగంలో ఉన్న కదిరమ్మ,వెంకటమ్మ చెరువుల నుండి వచ్చే ఊటనీరు ప్రవహించే కాలువలను మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాష ఆదేశాలతో వేంపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు జెసిబితో శుభ్రం చేసి బురద మట్టి, చెత్త చెదారం, చెట్ల ని తొలగించి వ్యర్థాలు ఇతర ప్రాంతాలకు తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాజీ జెడ్పిటిసి రంగప్ప,మేళ్ల వెంకటరమణలు మాట్లాడుతూ మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా ఆదేశాలతో ఎగువన ఉన్న చెరువుల నుండి ఊటనీరు ప్రవహించే కాలవలు పిచ్చి మొక్కలు గడ్డితో పేరుకు పోవడంతో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు తమ సొంత నిధులతో శుభ్రం చేయించడం జరిగిందని, కాలువలో శుభ్రం చేయడంతో ఊటనీరు వేంపల్లి చెరువుకు,చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుకు చేరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బైగారి రాజకుమార్, చంద్రబాబు, మధు, కన్నెమడుగు సోమశేఖర్,మల్లెం ప్రకాష్ నాయుడు, కదిరప్ప, రాయచోటి శశికుమార్,బైగారి జగన్నాథ నాయుడు, ఉదయ్ కుమార్,తిరుపతి నాయుడు, చైర్మన్ సుబ్రహ్మణ్యం,గట్టు రాజు,సురేష్ పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జగన్మోహన్ రాజు నిండు నూరేళ్లు చల్లగా వర్ధిల్లాలి

### మట్లి లో ఘనంగా జననేత చమర్తి జన్మదిన వేడుకలు
### మట్లి సర్పంచ్ నాగార్జునాచారి



అన్నమయ్య అక్టోబర్ 21 (తరణం బ్యూరో) అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలంలోని మట్లి గ్రామ పంచాయతీలో తెలుగుదేశం పార్టీ జిల్లా పార్లమెంటరీ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ జన్మ దిన వేడుకలను మట్లి సర్పంచ్ నాగార్జున చారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్రాజు ఉన్నత పదవులు అలంకరించి మరెన్నో పుట్టినరోజులు జరుపుకొని నిండు నూరేళ్లు చల్లగా వర్ధిల్లాలని కోరారు చమర్తి జన్మదిన వేడుకలు పురస్కరించుకుని. మట్లి ఎల్లంపల్లి కూడలి నందు కార్యకర్తలు అభిమానులు కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మోడం లక్ష్మయ్య, గుదే నాగభూషణం నాయుడు. మాజీ సర్పంచ్ నాగమణి, ఎంకే జయచంద్ర, వెంకటేశ్వర్లు, కర్ర చెక్క వెంకటరమణ, హై స్కూల్ చైర్మన్ నాగేశ్వరరావు. పుల్లగూర కేశవులు కనితి వెంకటరమణ ధర్మయ్య కార్యకర్తలు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కి పెద్ద పీట

### - పల్లె పండుగ తో గ్రామాలకు మహర్దశ
### - ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ భాషా



మదనపల్లి అక్టోబర్ 21, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : ఎన్డిఏ కూటమి పాలనలో గ్రామపంచాయతీలకు మహర్దశ సంతరించుకో నున్నాయని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు. సోమవారం మదనపల్లి మండలంలో పెద్ద ఎత్తున జరిగిన పల్లె పండుగ కార్య క్రమాలకు ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి చోట స్థానిక నాయకులు, ప్రజలు ఎమ్మెల్యే కి బ్రహ్మ రథం పట్టారు. నేడు ఒక్క రోజే 74 చోట్ల పల్లె పండుగ కార్యక్రమాలు పండుగ వాతావరణం లో కొనసాగాయి. ఆదివారం నిమ్మనపల్లి మండలం లో పెద్ద ఎత్తున జరిగిన భూమి పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు గ్రామ పంచాయతీలకు నూతన శోభను తీసుకొచ్చేందుకు పల్లె పండుగ ద్వారా శ్రీకారం చుట్టారన్నారు. గత ప్రభుత్వ వైసిపి పాలనలో పంచాయతీ నిధులు పక్కదారి పట్టించడం తోపాటు అభివృద్ధి ఆటకెక్కడం తో సర్పంచులకు అధికారాలు, నిధులు లేక పూర్తిగా అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సర్పంచులకు సర్వాధికారాలు ఇవ్వడంతో పాటు అధిక నిధులు కేటాయించడం జరుగు తోందన్నారు. పల్లె పండుగ కార్యక్రమాలతో గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు పెద్దపేట వేయడం, దీర్ఘ కలికా సమస్యల ను పరిష్కారం చేయడం సంతోషం గా ఉందన్నారు. పల్లె పండుగ తో గ్రామాలు అభివృద్ధి జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గుర్ల బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలబడుతుంది

### మృతుల కుటుంబాలకు చెందిన పిల్లల విద్యకు భరోసా
### .. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్





(విశాఖపట్నం.అక్టోబర్21,తరణం ప్రతినిధి)విజయనగరం జిల్లా గుర్ల గ్రామంలో కలుషిత నీటి ప్రభావంతో అతిసారం బారినపడి ఇటీవల మృతి చెందినవారి కుటుంబాలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరామర్శించారు. గుర్లలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక వద్ద బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,వారి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.అతిసార ఘటనపై విచారం వ్యక్తం చేస్తూ,బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలబడుతుందని భరోసా ఇచ్చారు. మృతుల కుటుంబ సభ్యుల్లో చదువుకునే పిల్లలు ఉంటే వారి విద్య బాధ్యతలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఏడుగురు మృతి చెందడం విచారకరమని, పలువురు ఆసుపత్రి పాలు కావడం ఆవేదన కలిగించిందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించి బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.గ్రామంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో కూడా మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా,నీటి కాలుష్యం నివారించేలా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని చెప్పారు.బాధితులు చెప్పిన విషయాలను ఓపికగా విన్న పవన్ కళ్యాణ్ సమస్యలను తీర్చేలా పని చేస్తామని భరోసా ఇచ్చారు.శుద్ధి చేసిన తాగునీరు ప్రతి కుటుంబానికి అందేలా జల జీవన్ మిషన్ పథకాన్ని పూర్తి స్థాయిలో ఉపయోగించుకునేలా ప్రణాళిక సిద్ధం అవుతుందని తెలిపారు.అధికారులపై ఆగ్రహించిన గుర్ల గ్రామస్తులు..పవన్ సాక్షిగా ఆందోళనగుర్లలో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ గ్రామస్తులతో ముఖాముఖి నిర్వహించగా, ఆ గ్రామానికి చెందిన వారు అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా ఉంటుందని, రక్షిత మంచినీటి ట్యాంకును సకాలంలో శుభ్రపరచడంలేదని,మండల కేంద్రమైన గుర్లలో ఒకే ఒక్క రక్షిత ట్యాంకు ఉండటం వల్ల తాగునీటి సమస్య తలెత్తుతోందని విన్నవించారు. తమ గ్రామంలో అతిసార వ్యాధి సోకి తొమ్మిది మంది చనిపోతే,అధికారులు ఒక్కరే చనిపోయారని తప్పుడు నివేదికలు ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఘనంగా టిడిపి నాయకుడు మౌర్య రెడ్డి జన్మదిన వేడుకలు

### పాల్గొన్న మండపల్లి రాహుల్ రెడ్డి



లక్కిరెడ్డిపల్లి ,అక్టోబర్, 21 తరణం విలేఖరి మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లిరాంప్రసాద్ రెడ్డి మేనల్లుడు మౌర్య రెడ్డి జన్మదినం వేడుకలు యనమల మదనమోహన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మండల యువనాయకులు యనమల మదనమోహన్, రాజంపేట డాక్టర్స్ డాక్టర్ సెల్ అధ్యక్షులు షఫీ నాయక్, మండిపల్లిఅభిమానులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# కువైట్ లో ఎన్నారై చాన్ భాష ఆధ్వర్యంలో ఘనంగా చమర్తి జన్మదిన వేడుకలు



అన్నమయ్య అక్టోబర్ 21 (తరణం బ్యూరో) కువైట్లో ఎన్నారై షేక్ చాంద్ బాషా ఆధ్వర్యంలో జననేత పేదలపాలిట పెన్నిధి, ప్రజా నాయకుడు చమర్తి జగన్మోహన్ రాజు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు జన్మదిన వేడుకలు రాజంపేట నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది ఆశీర్వదించడం జరిగింది ఆ పరమశివుడు ఆశీర్వాదంతో తెలుగుదేశం పార్టీలో మంచి మంచి ఉన్నత పదవులు అలంకరించి ప్రజలకు అండగా నిలవాలని భగవంతుని కోరుకుంటున్నాము ఈ కార్యక్రమం షేక్ చాన్ బాషా ఆధ్వర్యంలో జరగడం జరిగింది ఈ కార్యక్రమానికి పలువురు ఎన్నారైలు ముఖ్య అతిథులుగా వచ్చి జగన్ సార్ నిండు నూరేళు చల్లగా వర్ధిల్లాలని ఆశీర్వదించారు. శివ శంకర్ నాయుడు. కొల్లి ఆంజనేయులు నాయుడు. నగిరి నరసింహనాయుడు. చమర్తి వెంకటరామరాజు. చమర్తి రవీంద్ర రాజు. వేణుగోపాల్ రాజు. వి ఈశ్వరయ్య గౌడ్. బాలరాజు. వీళ్ళందరూ వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు మరొక్కసారి అందరి తరపున జగన్మోహన్ రాజు కు జన్మదిన శుభాకాంక్షలు

# చిట్రాజు మల్లమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించిన గుట్ట బాబు



అన్నమయ్య అక్టోబర్ 21 (తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం రామాపురం మండలం రాచపల్లి గ్రామం బీదవాండ్లపల్లి సోమవారం రామాపురం మండలం రాచపల్లి గ్రామం బీదవాండ్లపల్లి కు చెందిన ( టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాజంపేట పార్లమెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ నాయుడు నాయనమ్మ ) చిట్రాజు మల్లమ్మ పార్థివ దేహానికి టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్ గురిగింజ కుంట శివప్రసాద్ నాయుడు( గుట్ట బాబు) నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి గాలివీడు మండలాధ్యక్షుడు మురుగు నాగేశ్వరరావు మద్దె నరసింహనాయుడు టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాయచోటి నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నందకిషోర్ నాయుడు గురిగింజ కుంట భాస్కర్ నాయుడు రాజేందర్ నాయుడు చందు నాయుడు సభాపతి నాయుడు గజేంద్ర నాయుడు చలపతి నాయుడు ప్రేమ సాగర్ నాయుడు అప్ప నాయుడు నాగప్ప నాయుడు ముద్దుశెట్టి రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లిళ్లకు "ఎన్ ,ఎం" వెబ్ సర్వీసులను సద్వినియోగం చేసుకోండి

### - సంస్థ అధినేతలుసయ్యద్ నాసిర్ , మితాబ్ హుస్సేన్,



- కడప అక్టోబర్ 21 - (తరణం విలేఖరి) వివాహాది శుభకార్యాలకు "ఎన్,ఎం" సర్వీసులు కడప నగరంలో అందుబాటులో ఉన్నాయని సంస్థ అధినేతలు సయ్యద్ నాసిర్, మితాబ్ హుస్సేన్ లు తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో వారు మాట్లాడుతూ రాయలసీమ జిల్లాలతో పాటు కడప జిల్లా వ్యాప్తంగా మరియు కడప నగర ప్రజలకు తక్కువ ఖర్చుతో..వివాహాది శుభకార్యాలకు మూడు రకాలుగా ప్యాకేజీలు ఉన్నాయి సిల్వర్ ప్యాకేజీ 2,70,000, గోల్డెన్ ప్యాకేజ్ 7,50,000 ప్లాటినం ప్యాకేజ్ 10 లక్షలు పైన సిల్వర్ ప్యాకేజ్ లకు సంబంధించి ఫంక్షన్ హాళ్ళ కు డెకరేషన్, వీడియో, ఆల్బమ్ లతో పాటు, క్యాటరింగ్ సౌకర్యం కూడా కలదని చెప్పారు తమ వద్ద వారం రోజుల ముందే తమ పేర్లను నమోదు చేసుకుని 70% అడ్వాన్స్ బుకింగ్ చేసుకో వాలని కోరారు కస్టమర్లు కేవలం డబ్బు చెల్లిస్తే చాలు శుభకార్యం అయి పోయేంత వరకు తమ సిబ్బంది పని చేస్తుందని చెప్పారు. ప్రస్తుతం 2 లక్షల 70 వేలు భోజనం ఖర్చు కే సరి పోతుందని అలాంటిది తాము అన్ని రకాల సేవలు అందిస్తామని చెప్పారు మా సంస్థ అడ్రస్ రాజారెడ్డి వీధి కృపా చర్చి పక్కన ఉన్న తమను సంప్రదించాలని తెలిపారు.

# రాగన రామాపురం లో అంకమ్మ అమ్మవారి కి పొంగళ్ళు



నెల్లూరు అక్టోబర్ 21(తరణం బ్యూరో )సైదాపురం మండలంలోని రాగన రామాపురం గ్రామంలో కొలువై ఉన్న గ్రామ దేవతలు అంకమ్మ, మహలక్ష్మమ్మ, చెంగాళమ్మ అమ్మవార్లకు స్థానికులు పొంగళ్ళు పొంగించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రతి ఏటా చిత్తకార్తె మూడో ఆదివారం అమ్మవార్లకు పొంగళ్ళు పొంగించడం ఆనవాయితీ. పొంగళ్ళుతో పాటు వడపప్పు,బెల్లం ను అమ్మవార్లకు నైవేద్యంగా సమర్పిస్తారు. ఉద్యోగ రీత్యా ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన వారు సైతం అమ్మవార్ల అనుగ్రహానికి బారులు తీరి మొక్కులు చెల్లిస్తారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# ఘనంగా ఏంబిసీ చైర్మెన్ జెర్రిపాటి జైపాల్ జన్మదినం వేడుకలు

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ..బేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, అక్టోబర్ 21 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్ కు చెందిన ఏంబిసి చైర్మెన్ జేరిపాటి జైపాల్ చందానగర్ లోని స్వగృహంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఎంబీసీ చైర్మన్ జెరిపాటి జేపాల్ కు పూలమాల, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా బేరీ మాట్లాడుతూ..నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని అలాగే రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జేర్రిపాటి రాజు తో పాటు గచ్చిబౌలి శ్రీనివాస్ పటేల్, మాజీ కౌన్సిలర్ లక్ష్మి నారాయణ గౌడ్, మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, వడ్డెర సంఘం నాయకుడు కృష్ణ, రాములు, బీసీ నాయకులు, ప్రముఖ అడ్వకేట్ బండారి రమేష్ యాదవ్, నర్సింగ్ ముదిరాజ్, సీనియర్ జర్నలిస్ట్ బి.కృష్ణ, వై.నారాయణ, బీరప్ప, బి.సి.నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహిళచే మన సారే మనసార మన అమ్మకు" కార్యక్రమము



ఖానాపూర్ అక్టోబర్ 21(తరణం బ్యూరో )నిర్మల్ జిల్లా ఖానాపూర్లో సోమవారం శ్రీ శైవ క్షేత్ర వనిత శక్తి ఖానాపూర్ శాఖ ఆధ్వర్యంలో మన సారే మనసార మన అమ్మకు కార్యక్రమం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో చక్రపాణి నరసింహ మూర్తి యజ్ఞాచార్యులు ఆధ్వర్యంలో జరిగింది అమ్మవారి కిమందపల్లి వనితలు తమ సౌభాగ్యం కోసం భక్తి ప్రవత్తులతో భగవత్ సన్నిధిలో సమర్పించారు ఈ సందర్భంగా శ్రీ శైవ క్షేత్ర వనిత శక్తి నిర్మల్ జిల్లామేనేజింగ్ డైరెక్టర్ గోలి మాధవి మాట్లాడుతూ ఆర్యవైశ్య మహిళలు ప్రతి నెల ఒక అమ్మవారి దేవాలయంలో అమ్మవారికి సారెను సమర్పిస్తున్నారని,తెలియజేశారుఇట్టి ఈ సారె కార్యక్రమంలో మంద పల్లి వనిత సభ్యులు కటకం గీతా రాణి , చిన్నవార సరిత, చాడ స్వప్న ,మల్యాల వాణి పలువురు పాల్గొన్నారు

# సుప్రీం కోర్టు లైన్ క్లియర్..అభ్యర్థులకు చుక్కెదురు




శేరిలింగంపల్లి, అక్టోబర్ 21 (తరణం ప్రతినిధి):గ్రూప్1 మెయిన్స్ పరీక్షకు సుప్రీంకోర్టులో లైన్ క్లియర్ అయింది. ఈ సమయంలో పరీక్షల నిర్వహణలో జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. గ్రూప్ -1 పరీక్షను వాయిదా వేసేలా ఆదేశాలు ఇవ్వాలని పలువురు అభ్యర్థులు సుప్రీకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ పై సోమవారం విచారణ జరిపిన సీజేఐ ధర్మాసనం పరీక్ష వాయిదాకు నిరాకరించింది. మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకు సైతం ధర్మాసనం నిరాకరించిం ది. దీంతో షెడ్యూల్ ప్రకారం ఇవాళ మధ్యాహ్నం 2 గంటలకు గ్రూప్ 1 మెయిన్స పరీక్ష ప్రారంభం కానున్నది. మొత్తం 563 పోస్టుల భర్తీ కోసం ఇవాల్టి నుంచి 27వ తేదీ వరకు మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.,00 గంటల వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి. 31,383 మంది అభ్యర్థులు హాజరుకాబోతున్న ఈ పరీక్షల కోసం హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలోని భారీ బందోబస్తు మధ్య 46 పరీక్ష కేంద్రాలను అధికారులు సిద్ధం చేశారు. అన్ని ఎగ్జామ్ సెంటర్ల వద్ద బీవెన్ ఎస్ఎస్ 163 సెక్షన్ విధించారు.

# పోలీసు సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరవీరులకు సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి ఆధ్వర్యంలో..సన్మానం





శేరిలింగంపల్లి, అక్టోబర్ 21 (తరణం ప్రతినిధి):సైబరాబాద్ లో పోలీసు సంస్మరణ దినోత్సవం, 2024, అక్టోబర్ 21 న సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మొహంతి సైబరాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో అమరవీరుల స్మారక చిహ్నం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి పోలీసు అమరవీరులకు నివాళులర్పించారు. గౌరవ వందనాన్ని అనుసరించి, ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించి, అమర వీరుల స్మారకార్థం రెండు నిమిషాలు మౌనం పాటించారు. దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన 214 మంది పోలీసుల పేర్లను సీఎస్‌డబ్ల్యూ ఏడీసీపీ శ్రీనివాస్‌రావు ప్రకటించారు. పోలీసు సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సైబరాబాద్ పోలీసులు విద్యార్థులకు ఆన్‌లైన్‌లో ఓపెన్ హౌస్‌లు, పోలీసు సిబ్బందికి వ్యాసరచన పోటీలు, రక్తదాన శిబిరంతో సహా పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సంవత్సరం వ్యాసరచన పోటీలు సమాజంలో పోలీస్ ఇమేజ్‌ని మెరుగుపరచడంలో నా పాత్ర (పీసీ నుండి ఏ.ఎస్. ఐ, ఏఆర్ఎస్ఐ), సౌండ్ మైండ్ ఇన్ ఏ సౌండ్ బాడీ (ఎస్ఐ నుండి ఉన్నత అధికారుల వరకు) వంటి అంశాలపై దృష్టి సారిస్తుంది, విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తారు. అదనంగా, విద్యార్థులు టాప్ ఎంట్రీలకు మెమెంటోలు, బహుమతు లతో "మొబైల్ ఫోన్‌ల యొక్క న్యాయమైన వినియోగం" అనే అంశంపై పోటీపడతారు. గతంలో తమ ప్రాణాలను త్యాగం చేసిన వారిని గుర్తించేందుకు రోల్ కాల్ ఆఫ్ హానర్ నిర్వహించారు. ఎస్ఐ కె. హనుమంత్‌రెడ్డి (ఆమన్‌గల్), కానిస్టేబుల్ ఫహీముద్దీన్ (తలకొండపల్లి), ఆర్మ్‌డ్ కానిస్టేబుల్ ఈశ్వర్‌రావు కుటుంబాలను పోలీస్ కమిషనర్ శాలువాలతో సత్కరించి వారి సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ జడ్. సిపి ట్రాఫిక్ డీ.జోయెల్ డేవిస్, మాదాపూర్ డిసిపి డాక్టర్ జి.వినీత్, మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి, శంషాబాద్ డీసీపీ బి.రాజేష్, బాలానగర్ డీసీపీ కె.సురేష్ కుమార్, రాజేంద్రనగర్ డీసీపీ సీహెచ్. శ్రీనివాస్, డీసీపీ క్రైమ్స్ కె. నరసింహ, డీసీపీ ఈఓ డబ్ల్యూ కె.ప్రసాద్, మహిళలు అండ్ పిల్లల భద్రత డీసీపీ సృజన కర్ణం, డీసీపీ సైబర్ క్రైమ్స్ శ్రీబాలాదేవి, డీసీపీ యస్బి,సాయిశ్రీ, ఏడీసీఎస్పీ, ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు మినిస్టీరియల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

## ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తుంది పోలీసులే
## పోలీస్ అమరవీరుల సంస్మరణ సభలో
## జిల్లా ఎస్పి డా.జి.జానకి షర్మిల





నిర్మల్ అక్టోబర్ 21(తరణం బ్యూరో ) విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలని ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసేది పోలీస్ మాత్రమేనని ప్రపంచమంతా నిదురించిన మేల్కొని ఉండి విధులు నిర్వహించే ఘనత కూడా పోలీసు ఉద్యోగులు దేనని ఎస్పీ జానకి షర్మిల అన్నారు నిర్మల్ జిల్లా ప్రధాన సోమవారం ఉదయం కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ అమరవీరుల వారోత్సవాలు కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిథి గా హాజరై అమరవీరుల స్మారకార్థం కాగడాను వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశ సరిహద్దు భద్రతలో సైనికుడు ఎంత కీలకమో, రాష్ట్ర భద్రతలో పోలీసు కూడా అంతే కీలకమని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ప్రజావసరాల కోసం, సంరక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ పోలీస్ వ్యవస్థ అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. శాంతి భద్రతలు సక్రమంగా ఉంటే మారుమూల గ్రామాలకు కూడా అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. అక్టోబర్ 21 యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, 1959 చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థంగా తిప్పిగొట్టిన రోజు ఇది. ఈ సమరంలో కొంత మంది పోలీస్లు అమరులయ్యారు. విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ యోధుల త్యాగాలను స్మరించుకుందాం. దేశ సరిహద్దుల్లో సైనికులు అమరులైన రోజు ఇదిఅన్నారు . 1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులో కాపలాగా ఉన్న పదిమంది సిఆర్‌పిఎఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించారు. వారి స్మృతి చిహ్నంగా జరుపుకుంటున్నదే అమరవీరుల దినోత్సవమని వివరించారు పోలీసు విధి నిర్వహణ చాలా శ్రమతో కూడుకున్నది, ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు మాత్రమే పరిమితమయింది కాదు, ఇరవై నాలుగు గంటల ఉద్యోగం ఒక్క పోలీసు ఉద్యోగమే, పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేమని ఎస్పీ జానకి వివరించారు దేశాన్ని కాపాడే వాల్లు సైనిక జవానులైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి, భద్రతకు భరోసా కల్పించే శాంతి భద్రతలను కాపాడేది పోలీసు లేనని తెలిపారు ఈ సందర్భంగా త్యాగమూర్తుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు సమస్యలను అడిగి చెప్పిన సమస్యలను సాధ్యమైన%శీ%త తొందరగా పరిష్కరిస్తాం అని హామీ ఇచ్చారు . అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందించారు. అనంతరం పోలీసు వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ పోలీస్ మరవీరులకు రెండు నిమిషాలు శ్రద్ధాంజలి ఘటించారు. అందరూ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. అనంతరం ఈ సంవత్సరం అమరులైన వారి పేర్లను/ రోల్ ఆఫ్ హానర్ ను అదనపు ఎస్పీ సూర్యనారాయణ చదివారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సూర్యనారాయణ, భైంసా ఎఎస్పీ అవినాష్ కుమార్ , నిర్మల్ డిఎస్పి గంగారెడ్డి, ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐ లు, ఆర్.ఎస్ఐ లు, డీపీఓ స్టాఫ్, అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# నయా ఉదారవాద ఆర్థిక విధానాలపై అసంఘటిత కార్మికుల ఐక్య పోరాటాలే వారి సమస్యలకు..పరిష్కారం

## అఖిలభారత కార్మిక సంఘాల కేంద్రం
## ఎఐసిటియు నాయకుడు..మద్దికాయల అశోక్ ఓంకార్.




శేరిలింగంపల్లి, అక్టోబర్ 21 (తరణం ప్రతినిధి):కర్ణాటక శ్రామిక శక్తి, ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 19, 20 తేదీలలో బెంగళూరులో జరుగుతున్న రక్షణ రహిత కార్మికులు అనగా అన్ ప్రొటెక్టెడ్ వర్కర్స్ వారి సమస్యల మీద రెండు రోజుల వర్క్ షాప్ లో ఏఐసిటియు జాతీయ నాయకులు కామ్రేడ్ మద్దికాయల అశోక్ ఓంకార్ హాజరై మాట్లాడుతూ..అనేక సంవత్సరాలుగా కార్మికులు పోరాటం చేసి రాజ్యాంగ పరిధిలో సాధించుకున్న సుమారు 29 కార్మిక చట్టాలను రద్దుచేస్తూ వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం జరిగిందని, అవి నయా ఉదారవాద ఆర్థిక విధానాలను బలోపేతానికి ఉపయోగపడుతున్నా యని, 93 శాతంగా ఉన్న అసంఘటి త కార్మికులు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ వర్కర్స్ లకు ఎటువంటి సామాజిక, ఆర్థిక, భద్రత లేకుండా వారిని పేదరికంలోకి నెట్టే విధంగా ఉన్నాయ అని ఘాటుగా విమర్శించారు. ఈ 93 శాతంగా ఉన్న అసంఘటిత కార్మికుల శ్రమ దోపిడితో కార్పొరేట్ సంస్థలు వ్యక్తులు మరింత ధనవంతులుగా తయారవుతూ సంపదను పోగేసుకుంటున్నారు. ఈ విధంగా దోపిడీకి గురవుతున్న కార్మికులు ఐక్యంగా తమ రంగాల్లో ఉన్న సమస్యలతో పాటు వర్గ దృక్పథాన్ని, సామాజిక దృక్పథాన్ని పెంచుకుంటూ రాజకీయ చైతన్యంతో ఐక్యంగా ఈ మనువాద ఫాసిస్టు కార్పొరేట్ వ్యవస్థను నయా ఉదారవాద ఆర్థిక విధానాలను ప్రతి ఘటించడానికి సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక రాష్ట్ర లేబర్ పాలసీ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ బాబు మాథ్యూ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ..నాలుగు లేబర్ కోడ్ ల గురించి వివరిస్తూ, అసంఘటిత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల, వాటి పరిష్కారానికి చట్టబద్ధంగా ఏ విధంగా రక్షణ కల్పించాలో వివరించారు. ఈ సమావేశానికి కామ్రేడ్ అనీష్ జార్జ్ ఎన్టియుఐ నాయకురాలు సమన్వయకర్తగా వ్యవహరించారు. సమావేశంలో దక్షిణాది రాష్ట్రాల నుండి వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసిటియు, ఎన్టియుఐ, ఐఎఫ్ టి యు, కర్ణాటక శ్రామిక శక్తి, వివిధ కార్మిక సంఘాలు వారి ప్రతినిధులు ఈ వర్క్ షాప్ కు హాజరైనారు. తెలంగాణ నుండి ఏఐసిటియు రాష్ట్ర అధ్యక్షులు తుడుం అనిల్ కుమార్, మొగిలి శ్రీనివాసరావు, కూతురు ఇంద్రారెడ్డి, దానయ్య, వెంకటేశ్వరరావు, శివాని, రమేష్, భద్రయ్య, మొగిలి, రాంబాబు, భాస్కర్ తదితర ప్రతినిధులతో పాటు కేరళ నుండి ఎఐసిటియు జాతీయ నాయకులు లాల్, అలీ గారలు పాల్గొన్నారు.

# న్యాయదేవత "కళ్ల గంతలు' తొలగింపు..చారిత్రాత్మక ఘట్టం

## బ్రిటీష్ కాలం నాటి దుస్తుల స్థానంలో చీరకట్టుతో కొత్తగా రూపుదిద్దుకున్న న్యాయదేవత

## బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు..బేరి రామచంద్ర యాదవ్



శేరిలింగంపల్లి, అక్టోబర్ 21 (తరణం ప్రతినిధి):సుప్రీంకోర్టులోని న్యాయమూర్తుల నూతన విగ్రహం ఏర్పాటు. బ్రిటీష్ కాలం నాటి పేర్లు గుర్తులు సవరణల నేపథ్యంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. కోర్టులు, లీగల్ ఛాంబర్లు, సినిమాల లో కళ్లకు గంతలు కట్టి కనిపించే 'న్యాయ దేవత విగ్రహం రూపు మారింది. కళ్ల గంతలను సుప్రీంకోర్ట్ తొలగించింది. అంతేకాదు, న్యాయ దేవత ఒక చేతిలో ఉండే ఖడ్గం స్థానంలో రాజ్యాంగ ప్రతిని ఉంచింది. బ్రిటిష్ కాలం నాటి దుస్తుల స్థానంలో చీరకట్టుతో విగ్రహాన్ని రూపొందించా రు. ఈ మేరకు కొత్త విగ్రహాన్ని సుప్రీంకోర్టులోని న్యాయమూర్తుల లైబ్రరీలో ఏర్పాటు చేశారు. భారతీయ న్యాయవ్యవస్థ చిహ్నానికి కొత్త రూపును తీసుకురావడమే లక్ష్యంగా ఈ కీలకం, ఇకపై గుడ్డిది కాదు' అని సుప్రీంకోర్ట్ స్పష్టమైన సందేశం ఇచ్చినట్టు అయింది. ఈ మార్పులు తీసుకొచ్చేందుకు ప్రధాన న్యాయ మూర్తి డివై చంద్రచూడ్ చొరవ చూపించారు. మార్పుల అవసరాన్ని ఆయన గుర్తుచేశారు. కాగా, మునుపటి న్యాయ దేవత విగ్రహం ఒక చేతిలో శిక్షకు చిహ్నంగా ఖడ్గం ఉండేది, దాని స్థానంలో అందరికీ సమానత్వాన్ని అందించే రాజ్యాంగాన్ని ఉంచారు. వలస వారసత్వాన్ని అధిగమించి ముందుకు వెళ్లాల్సిన తరుణం ఇదని సీజెఐ డీవై చంద్రచూడ్ భావించారని సుప్రీంకోర్ట్ వర్గాలు చెబుతున్నాయి. ' చట్టం గుడ్డిది కాదు. అందరినీ సమానంగా చూస్తుంది" అని ఆయన అన్నారని సమాచారం. అందుకే న్యాయ దేవత కొత్త రూపంలో ఈ సూత్రం ప్రతిబింబించేలా చూసుకున్నారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ..న్యాయదేవత నుండి వందమంది దోషులు తప్పించుకున్నా కానీ ఒక్క నిర్దోషికి శిక్ష పడరూడదు. నేటి సమాజంలో వందలమంది వేలాదిమంది మంచి లక్షణాలు గల అమాయకులు శిక్షలు అనుభవిస్తు న్నారు. నేటి సమాజంలో తప్పు చేసి తప్పించుకొని తిరుగుతున్న చాలామంది ధనవంతులు అధికారా న్ని అడ్డం పెట్టుకొని డబ్బు బలంతో అధికారం బలంతో తప్పుచేసి యదేచ్ఛగా తిరుగుతున్నారు. న్యాయం కోసం ప్రశ్నించే వాళ్ళని అణగదొక్కుతున్నారు. దేశంలో ఉన్న అన్ని రంగాలలో అధికారం కోసం అన్యాయాలు చేస్తూనే మార్పులు జరిగాయి. తద్వారా 'చట్టం చేస్తూనేఉన్నారు. అమాయకులను బలి చేస్తూనే ఉన్నారు, ప్రజాస్వామ్య దేశంలో ప్రజలే రాజులు అన్నారు, కానీ నేటికీ ధనవంతులు దోపిడీ దారులదే రాజ్యం నడుస్తుంది శ్రీకృష్ణ భగవానుడు చెప్పిన మాటలు భగవద్గీతలో ధర్మో రక్షిత రక్షిత ధర్మం అన్నారు. ధర్మాన్ని మనల్ని కాపాడితే ఆ ధర్మాం మనల్ని కాపాడుతుంది అన్నారు. నేటి సమాజంలో అది ఎక్కడ కూడా కనబడట్లేదు ధర్మాన్ని బంధి చేస్తున్నారు అధర్మాన్ని నడిపిస్తున్న మరి నేటి సమాజంలో ప్రజలు సమాజం పట్ల అవగాహన తెచ్చుకుని ధర్మాన్ని న్యాయాన్ని కాపాడాలని కోరుతున్నాము అని భేరి రామచందర్ యాదవ్ సర్వేజనా సుఖినోభవంతు అన్నారు.

# సమాజంలో పోలీసుల సేవలు మరువలేనివి, ఖానాపూర్ సర్కిల్లో 20 మంది పోలీసుల బలి అమరవీరులకు ఘన నివాళి డీఎస్పీ గంగారెడ్డి



ఖానాపూర్ అక్టోబర్ 21(తరణం బ్యూరో ) సమాజంలో పోలీసుల సేవలు మరువలేనివని ఖానాపూర్ సర్కిల్లో నక్సలైట్ల చర్యలకు వివిధ సంఘటనలో సుమారు 20 మంది పోలీసులు బలి అయ్యారని నిర్మల్ డిఎస్పి గంగారెడ్డి అన్నారు సోమవారం ఖానాపూర్ పోలీస్ స్టేషన్లో పోలీస్ అమరవీరుల స్తూపానికి ఘన నివాళులర్పించారు 1987 89 సంవత్సరాల్లో ఖానాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సింగపూర్ రాజు రా అడవుల్లోజీపు బాంబు బ్లాస్టింగ్ లో ఎస్సై తో సహా 9 మంది పోలీసులు చనిపోయారని అలాగే కడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని అల్లం పెల్లి అడవుల్లో ఎదురు కాల్పులు ఎన్కౌంటర్లో సుమారు పదిమంది పోలీసులు, ఖానాపూర్ తర్లపాడు రోడ్ లో ఎస్సై ఇలా పలు సంఘటనలో 20 మంది వరకు పోలీసులు బలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు విధి నిర్వహణలో అమరులైన పోలీసులను స్మరించుకోవడం ప్రతి ఏటా అక్టోబర్ 21న జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు ఈరోజు పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవంగా జరుపుకుంటారన్నారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ సిఐ సైదారావు ఎస్సై రాహుల్ గైక్వాడ్ పోలీస్ సిబ్బంది తదితరులు అమరవీరులకు నివాళులర్పించారు వారి త్యాగాలను కొనియాడారు

# ప్రసూతి మరణాలు తగ్గేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




నిర్మల్ అక్టోబర్ 21(తరణం బ్యూరో ) ప్రసూతి మరణాలు తగ్గించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వైద్యాధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్యారోగ్య శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రసూతి మరణాలు తగ్గించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు నమోదైన ప్రసూతి మరణాలకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ మహిళలకు పరీక్షలు నిర్వహిస్తూ రక్తహీనత, పోషకాహార లోపాలను గుర్తించి అవసరమైన వారికి ఐరన్, కాల్షియం మాత్రలు అందించాలన్నారు. పోషకాహారం పట్ల గర్భిణుల్లో అవగాహన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఏఎన్ఎం, ఆశ, అంగన్వాడి టీచర్లతో గర్భిణులకు మానసిక ఆరోగ్యం పై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. హైరిస్క్ కేసులు ఉన్న గర్భిణులను గుర్తించి అవసరమైన చికిత్సను అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అన్ని ఆసుపత్రుల వద్ద కట్టుదిట్టమైన భద్రతను కొనసాగించాలన్నారు. ఆసుపత్రిలోని సీసీ కెమెరా నిఘాలో పర్యవేక్షించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నిరంతరం నియంత్రణ చర్యలు కొనసాగించాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు నమోదైన డెంగ్యూ, ఇతర విష జ్వరాలకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి రాజేందర్, వైద్యాధికారులు సురేష్, సౌమ్య, వైద్యులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉట్నూరులో అర్జీదారులకు బొజ్జన్న బువ్వ అన్నదానం




ఖానాపూర్( ఉట్నూర్ )21(తరణం బ్యూరో ) స్థానికఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ ఆధ్వర్యంలోభోజ్జన్న భువ్వ ప్రతి సోమవారం పేద ప్రజాల ఆకలి తీర్చుడానికి ఉట్నూరు మండల కేంద్రంలో అన్నదానం నిర్వహిస్తారు సూదురా ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు కార్యాలయాల్లో తమ సమస్యలు తెలుసుకొని ఆర్జీలు సమర్పించి భోజనం చేస్తారు ఈ కార్యక్రమం లో బిరుదుల లాజర్ ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్, భారతపు శ్రీ రాములు శివాజీ, బిసి సెల్ నాయకులు, భీమన్న మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోలీస్..దేశంలోనే నెంబర్.1, సైబర్ నేరాల నియంత్రణలో టాప్

## డ్రగ్స్, గంజాయిపై టీజీ న్యాబ్ ఉక్కుపాదం ఫ్రెండ్లీ పోలీసింగ్ ప్రజలతోనే.. క్రిమినల్స్ ను సహించం, సికింద్రాబాద్ ఆలయ ఘటనపై ఉద్రిక్తత పెంచడం సరికాదు పోలీసు అమరవీరుల సంస్మరణ సభలో సీఎం రేవంత్



శేరిలింగంపల్లి, అక్టోబర్ 21 (తరణం ప్రతినిధి):సైబర్ క్రైం నియంత్రణలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు దేశంలోనే నంబర్ 1గా గుర్తింపును తెచ్చుకు న్నారని సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలను టీజీ న్యాబ్ విభాగం ఉక్కుపాదంతో అణిచివేస్తోందని తెలిపారు. తెలంగాణ పోలీసుల పని తీరు ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఇవాళ పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గోషామహల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అమరుల స్తూపం వద్ద నివాళులు అర్పిం చారు. అనంతరం మాట్లాడుతూ..ఖద్దర్, ఖాకీల విధులను సమాజం ఎప్పుడు నిశితంగా గమనిస్తుందని, అందుకే ఆదర్శంగా ఉండేలా పని చేద్దామని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రభుత్వం పోలీసులకు ఎప్పుడు అండగా ఉంటుం దని హామీ ఇచ్చారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ ప్రజలతోనే ఉండాలని, క్రిమినల్స్ విషయలో కఠినంగా వ్యవహరించాలని సీఎం స్పష్టం చేశారు. పోలీసులు సహనం, ఓపికతో విధులు నిర్వహించాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణలో టాప్డ్రగ్స్, గంజాయిపై టీజీ న్యాబ్ ఉక్కుపాదం ఫ్రెండ్లీ పోలీసింగ్ ప్రజలతోనే..క్రిమినల్స్ ను సహించం – సికింద్రాబాద్ ఆలయ ఘటనపై ఉద్రిక్తత పెంచడం సరికాదు పోలీసు అమరవీరుల సంస్మరణ సభలో సీఎం రేవంత్నిందితులను శిక్షిస్తాం..సికింద్రాబాద్ ముత్యాలమ్మ దేవాలయం ఘటనలో నిందితులను కఠినంగా శిక్షిస్తామని, కొందరు ఉద్రిక్త పరిస్థితులను నెలకొ ల్పేందుకు ప్రయత్నిస్తున్నా రని, ఇది మంచిది కాదని సీఎం అన్నారు. అలాంటి వారిని సహించేది లేదన్నారు. ఈ కేసులో పోలీసుల దర్యాప్తుపై ఎలాంటి అనుమానాలు పెట్టుకోవద్దని, దోషులకు శిక్ష కచ్చితంగా పడుతుందని పేర్కొన్నారు.ఏఐతో ట్రాఫిక్ నియంత్రణ..హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్యను అధిగ మించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ను ఉపయోగించి చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఇందుకు అవసరమయ్యే సాంకేతికత, ఇతర సదు పాయాలను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.విధుల్లో మరణించివారికి పరిహారం పెంపు..విధుల్లో ఉండి అమరులైన వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. వారికి నష్ట పరిహారాన్ని పెంచుతున్నట్లు ప్రకటించారు. బాధిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. విధి నిర్వహణలో మరణిస్తే కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, అసిస్టెంట్ సబ్ ఇన్స్ పెక్టర్ లకు రూ.కోటి, సబ్ ఇన్స్ పెక్టర్, ఇన్స్పెక్టర్లకు రూ.1.25 కోట్లు, డీఎస్పీ, అదనపు ఎస్పీలకు రూ.1.50 కోట్లు, ఎస్పీ, ఐపీఎస్ లకు రూ. 2 కోట్ల పరిహారాన్ని అందించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. అంగవైకల్యం, తీవ్రగా ఉన్న వారి విషయంలోనూ ఇచ్చే పరిహారాన్ని పెంచినట్లు సీఎం వెల్లడించారు. పోలీసు కుటుంబాల పిల్లల కోసం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఏర్పాటు చేస్తున్న విషయాన్ని సీఎం గుర్తు చేశారు.

# సృజనాత్మకతను బోధించలేము

## .నీలకంఠ

పటాన్ చేరు, అక్టోబర్ 21 (తరణం ప్రతినిధి):పటాన్ చేరు నియోజకవర్గంలోని రుద్రారంలో గల గీతం విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నిజమైన సృజనాత్మకత లోపల నుంచి వస్తుందని, అది బోధించలేని దని రెండు జాతీయ, ఐదు నంది అవార్డులను గెలుచు కున్న ప్రఖ్యాత చిత్రనిర్మాత నీలకంఠ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్-లో 'షూటింగ్ నీలకంఠ' పేరిట సోమవారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులతో తన అంతర్దృష్టిని పంచు కున్నారు. బహుముఖ ప్రజ్ఞ, వినూత్నమైన కథలు, సినిమాల్లో మార్పులేనితనం ప్రాముఖ్యతలను వివరిస్తూ, 'ఒక్కొక్కటీ మూడు లేదా నాలుగు కళా ప్రక్రియల కలయికతో నేను విభిన్న రకాల చిత్రాలను చేశాను. ప్రయోగాలు చేస్తూ ఉండండి, అది మీ మనస్సును చురుకుగా, సజీవంగా ఉంచుతుంది. మీరు ఎల్లప్పుడూ కొత్తదనాన్ని ఉత్పత్తి చేస్తున్నారని నిర్ధారించుకోవడానికి తాజా ఆలోచనలతో విభిన్న మార్గాలను అనుసరించండి' అని ఉద్బోధించారు. సినిమాపై తన తొలి ఆసక్తిని గుర్తుచేసుకుంటూ నీలకంఠ, తన ప్రయాణం 13,14 ఏళ్ల చిన్న ప్రాయంలోనే ప్రారంభమైందన్నారు. ప్రముఖ దర్శకుడు బాపు దర్శకత్వం వహించిన 'బుద్ధిమంతుడు' చూసిన తర్వాత, కెమెరా వెనుక మాయాజాలం జరిగేలా ఎవరో ఉన్నారని తాను గ్రహించానని చెప్పారు. ఈ ఆవిష్కరణ తనలో సినిమా పట్ల ఉత్సుకత, అభిరుచిని పెంచిందని, విజయవాడలోని లీలామహల్, నవరంగ్ టాకీస్-లు తన 'నేర్చుకునే దేవాలయాలు'గా ఆయన అభివర్ణించారు. ఫిలిం స్కూల్స్ సినిమాతీసే మెళకువలను బోధిస్తాయే తప్ప సృజనాత్మకతను కాదని స్పష్టీకరించారు. చలన చిత్రాలను గమనించడం, వాటి సూక్ష్మ నైపుణ్యాలను మెచ్చుకోవడం, ఆ పాఠాలను అంతర్గతీకరించడం ద్వారా తనకు సినీ జ్ఞానం, ప్రేరణ వచ్చాయని చెప్పారు. సినీ రచయితగా తన ప్రస్థానం అనుకోకుండా ఆరంభమైందని చెబుతూ, యువ సృజనాత్మ కులకు అవకాశాలు వచ్చి నప్పుడు వాటిని సద్విని యోగం చేసుకోవాలని నీలకంఠ సూచించారు. ఊహించని సవాళ్లను స్వీకరించి, తన నైపుణ్యాలను మెరుగుపరచుకోవడంలో పట్టుదలతో ఉండడం వల్లే తనకు జాతీయ అవార్డులు లభించాయన్నారు. నటులు, దర్శకుల పాత్ర గురించి చెబుతూ, ఇద్దరి మధ్య పరస్పర అవగాహన అతి ముఖ్యమని నీలకంఠ స్పష్టీకరించారు. 'దర్శకుడు నటుడిని నిజంగా అర్థం చేసుకోవడానికి, పాత్రను రూపొందించడానికి మార్గనిర్దేశం చేయాలి. నటుడు దర్శకుడి దృష్టిని పట్టుకోకపోతే, అది వారి ఇష్టం. దాన్ని దర్శకుడు బయటకు తీసుకురావాలి' అన్నారు. పాటలను చొప్పించడం కాకుండా, నిజమైన భావోద్వేగంతో కథనాన్ని మెరుగుపరస్తు న్నంత కాలం పాటల పట్ల ఆయన మక్కువను ప్రదర్శించారు. చిత్ర నిర్మాణంలో కనులకింపుగా తీసే (విజువలైజేషన్) ప్రభావం గురించి, సరైన లొకేషన్ దర్శకుని దృష్టిని ఎలా ఖచ్చితంగా వ్యక్తపరుస్తుందని అనే దాని గురించి కూడా నీలకంఠ వివరించారు. తాను తీసిన చిత్రాలలో విరోధి తన మదిలో ప్రత్యేకమైన స్థానం సంపాదించుకున్నట్టు చెప్పారు. అంతర్జాతీయ చలన చిత్రాలను అందరికీ చేరువ చేస్తున్న ఓటీటీ వేదికను ఆయన ప్రశంసిస్తూ, మారుతున్న చలనచిత్ర అభిరుచికి అది నిదర్శన మన్నారు. సినిమాలపై విమర్శకులు అభిప్రాయాలను వ్యక్తం చేయడంలో తప్పులేదు కానీ, అది ఫలానా వీక్షకులను ఆకట్టుకోలేకపోయిందంటూ, వారిని ఏ, బీ, సీ కేటగిరీలు వర్గీకరించి చెప్పడం తగదంటూ అసహనం వెలిబుచ్చారు. నేపథ్య సంగీతం సన్నివేశాలను అధిగమించకుండా, సమపాళ్లలో ఉండాలని, అది చిత్రం యొక్క భావోద్వేగ ప్రభావాన్ని మరింత పెంచుతుందని చెప్పారు. బలగం లాంటి కాన్సెప్ట్ బేస్డ్ సినిమాలలో లోతు, ఔచిత్యం ఉన్నాయని ప్రశంసించారు.నీలకంఠ, ఆయన పనితీరును పరిచయం చేస్తూ నిర్వాహకులు, పరిమాణం కంటే నాణ్యతను విశ్వసించే ఒక అద్భుతమైన చిత్ర నిర్మాతగా అభివర్ణించారు. షో, మిస్సమ్మతో సహా ఆయన సినిమాలు బలమైన పాత్రలు, అర్థవంతమైన కథలు, వినోదం, ఆత్మ పరిశీలన మధ్య సమ తుల్యతను సాధించడంలో ఆయన ప్రతిభను ప్రదర్శిస్తాయన్నారు. ఈ కార్యక్రమాన్ని వెంకట సుబ్బు పేటేటి సమన్వయం చేయగా, డాక్టర్ సుష్మ వందన సమర్పణతో ముగిసింది.

# ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు డిటి మంజులకు అందజేసిన ఎంపీవో జిల్లా అధ్యక్షులు చిక్యాలరత్నాకర్ రావు



ఖానాపూర్ అక్టోబర్ 21(తరణం బ్యూరో ) ఎమ్మెల్సీ పట్టబద్రుల ఓటు నమోదును మండల పరిషత్ అధికారి జిల్లా సంఘ అధ్యక్షులు చిక్యాల రత్నాకర్ రావు ఖానాపూర్ రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ మంజులకు సోమవారం అందజేశారు పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు తాసిల్దార్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశారని ఆఫ్లైన్ ఆన్లైన్లో నమోదుకు ఉద్యోగులు నిరుద్యోగ పట్టబద్రులు సద్వినియోగం చేసుకోవాలని రత్నాకర్ రావు ప్రకటనలో కోరారు

# ఘనంగా పోలీసు పరేడ్ గ్రౌండ్ లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

### ప్రభుత్వం తరపున చెక్కులు అందించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్, జిల్లాపరిషత్ ఛైర్ పర్సన్ ఆనం ఆరుణమ్మ, మేయర్ స్రవంతి,ఇతర ప్రముఖులు



నెల్లూరు, అక్టోబర్ 21(తరణం బ్యూరో. ఎన్. వెంకటరత్నం )దేశ ప్రజల రక్షణలో ప్రాణ త్యాగం చేసిన పోలీస్ మహనీయులకు నివాళి అర్పిస్తూ, వారి కుటుంబాలకు అందరం తోడుగా ఉన్నామని తెలియజేసే మహోత్తరమైన రోజే పోలీసు అమరవీరుల దినోత్సవమని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి పేర్కొన్నారు.

సోమవారం పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత సంస్మరణ స్థూపం వద్ద విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులకు మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి పోలీసు లాంఛనాలతో ఘన నివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబాలకు ప్రభుత్వం తరపున చెక్కులు అందించారు.ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ.. దేశ సరిహద్దుల్లో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశ రక్షణలో ఎందరో సైనికులు అసువులు బాస్తున్నారన్నారు. అటువంటి వారి త్యాగనిరతిని గుర్తు చేసుకుంటూ వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని సందేశాన్ని ఇచ్చేందుకు ఇటువంటి సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. దేశ సరిహద్దుల్లో సైన్యం నిత్యం పోరాడుతూనే ఉంటుందని, సముద్ర మట్టానికి దాదాపు ఐదు కిలోమీటర్ల ఎత్తున ఉన్న హిమాలయాల్లో తమ ప్రాణాలను సైతం ప్రాణంగా పెట్టి దేశాన్ని కాపాడుతున్నారన్నారు. అదేవిధంగా దేశ అంతర్గత భద్రత విషయంలో పోలీసులు నిత్య పోరాటం చేస్తున్నారని, నక్సలిజాన్ని రూపుమాపేందుకు ఎంతో కృషి చేశారన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ మాఫియా వల్ల యువత తమ భవిష్యత్ ను పాడు చేసుకుంటున్నారని, దీనిని సమర్థంగా ఎదుర్కొనేందుకు పోలీస్ శాఖ వారు కృషి చేయాలన్నారు. పాఠశాలలు , కళాశాలల స్థాయిలో ఎన్సీసీ లో విస్తృతంగా విద్యార్థులను చేర్చే విధంగా జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ కృషి చేయాలన్నారు. దీనివల్ల చిన్న వయసులోనే క్రమశిక్షణ, దేశభక్తి పెరిగి రక్షణ దళాలలో చేరి దేశానికి సేవ చేయాలనే స్ఫూర్తి కలుగుతుందన్నారు. అదేవిధంగా పోలీస్ సెలక్షన్స్ లో నిలిచి, శిక్షణలో ఉద్యోగాలు త్రుటిలో తప్పిపోయిన వారికి దేవదాయ శాఖలో సెక్యూరిటీ గార్డ్స్ గా తీసుకునేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రేపటి సమాజానికి భద్రత కల్పించే ప్రక్రియలో ప్రాణాలను అర్పించిన వారికి నివాళి ఘటించడమే కాకుండా ఆయా కుటుంబాలను భవిష్యత్తులో కూడా ఆదుకుంటామన్నారు.జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ.. పోలీసు అమరవీరుల త్యాగాలకు గుర్తుగా సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్నామని, సమాజ రక్షణకై పోరాడుతున్న పోలీసుల కృషి స్ఫూర్తిదాయకమన్నారు. వారు ఎల్లప్పుడూ ప్రజల మనసుల్లో నిలిచి ఉంటారని వారి సేవలను కొనియాడారు.జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ మాట్లాడుతూ.. 1959 వ సంవత్సరము అక్టోబరు 21 వ తేదీ జమ్మూ కాశ్మీర్ లోని హిమాలయ పర్వత శ్రేణుల్లో సముద్రమట్టానికి ఐదు కిలోమీటర్ల ఎత్తున గల భారత దేశ సరిహద్దు అయిన లడాక్ భూ భాగం లోకి చైనా దురాక్రమణకు పాల్పడిన సమయంలో అసువులు బాసిన వీర జవాన్ల కు నివాళిగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. గత సంవత్సరం విధి నిర్వహణలో ప్రాణాలు వదిలిన పోలీస్ సిబ్బందికి తమ ప్రగాఢ నివాళి అర్పిస్తున్నామన్నారు. అదేవిధంగా అమరులైన వారి కుటుంబాలను ఆదుకునేందుకు, అవసరమైన సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగం ఎప్పుడు సంసిద్ధంగా ఉంటుందన్నారు.జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ మాట్లాడుతూ.. దేశ సరిహద్దుల నుండి మన ఇంటి సరిహద్దుల వరకు అనునిత్యం కాపాడుతూ తమ ప్రాణాలను సైతం ఒడ్డి జవాన్లు,పోలీసులు పోరాడుతున్నారన్నారు. జిల్లాలో పోలీస్ సంక్షేమం పై ప్రత్యేక దృష్టి పెట్టి, ప్రతి శుక్రవారం వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. జిల్లాలో గత సంవత్సరం ప్రాణాలోదిలిన 12 మంది పోలీసు వారికి నివాళి అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరపున పరిహారం అందించామన్నారు.ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి, నెల్లూరు నగర పాలక సంస్థ మేయర్ స్రవంతి, జాయింట్ కలెక్టర్ కార్తీక్, నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ, అడిషనల్ ఎస్పీ సౌజన్య, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కడప డిఎస్పీని కలిసిన టిడిపి నేతలు



ఒంటిమిట్ట అక్టోబర్ 21 తరణం విలేఖరి కడప డిఎస్పి వెంకటేశ్వర్లు కలిసిన ఒంటిమిట్ట మండలానికి చెందిన అడ్వకేట్ రాందాస్, టిడిపి నాయకులు ఈశ్వరయ్య సోమవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి శాలువా కప్పి పుష్పగుచ్చము అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పాల్గొన్నారు.

# శ్రీ కామాక్షి దేవి సమేత రామలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట

### ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



నెల్లూరు అక్టోబర్ 21(కాకతీయ )మనుబోలు మండలంలోని బద్దెవోలు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కామాక్షి దేవి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా సోమవారం నిర్వహించిన విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమాల్లో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి,సతీమణి జ్యోతి, రాజా గోపాల్ రెడ్డి,పాల్గొన్నారు.ఆయనకు ఆలయ కమిటీ ప్రతినిధులు, స్థానికులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా అక్కడ హెూమాలు, విశేష పూజలు జరిగాయి.ఈ పూజా కార్యక్రమాల్లో కమిటీ అధ్యక్షుడు వెంకట క్రిష్ణారెడ్డి, కార్యనిర్వాహకులు రామక్రిష్ణయ్య కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ సమస్యల పైన కలెక్టరు కు వినతి పత్రం

### ముఖ్యమంత్రి గ్రామ పంచాయతీల సమస్యలపై స్పందించాలి



లక్కిరెడ్డిపల్లి, అక్టోబర్ 21 తరణం విలేఖరి రాష్ట్రంలో గత ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి సచివాలయంలో 11 మంది ఉద్యోగులను నియమించినది . గ్రామ సచివాలయ వ్యవస్థ పైన సరియైన పర్యవేక్షణ నియంత్రణ లేక గ్రామాల్లో సచివాలయం ఉద్యోగుల పనితీరు పై పర్యవేక్షణ లేక అధ్వాన్నంగా తయారయింది. ఈ రోజు అన్నమయ్య జిల్లాలోని గ్రామపంచాయతీ సర్పంచులు సచివాలయ వ్యవస్థలపై సర్పంచులకు పూర్తి అధికారం ఇవ్వాలని సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగుల పనితీరు మెరుగుపడాలని జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ కు ఈ సందర్భంగా వినతి పత్రాన్ని గ్రామపంచాయతీ సర్పంచ్లు అందించారు. గత మూడు సంవత్సరాల నుంచి సర్పంచులు రాష్ట్ర ప్రభుత్వము గ్రామాలకు రావాల్సిన ఆర్థిక నిధులు అందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర పంచాయతీ రాష్ట్ర కమిటీ సర్పంచ్ల వ్యవస్థాపక అధ్యక్షులు వైవి బి రాజేంద్రప్రసాద్ నాయకత్వంలో గతంలో రాష్ట్ర ప్రభుత్వానికి అనేకసార్లు వినతి పత్రం సమర్పించిననామని పోరాటాలు, ఉద్యమాలు, చేసిన ఫలితం లేదని ఇప్పటికైనా నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఉప ముఖ్యమంత్రి అయిన పవన్ కళ్యాణ్ సర్పంచులకు ఇస్తామన్న హామీలు నెలకు పదివేల రూపాయలు పారితోసిము, మాజీ సర్పంచ్లు లకు జీవితకాల పెన్షన్లు అందించాలని, జిల్లా కలెక్టర్లు ద్వారా గ్రామపంచాయతీ సచివాలయంలో అజమాయసి పనితీరు మెరుగుపడాలని, అవసరమున్న మేరకు సచివాలయ సిబ్బందిని ఉంచి సచివాలయ సిబ్బందిని గ్రామపంచాయతీకి అనుసంధానం చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ తో కూడిన వినతీ పత్రాన్ని అందించారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి కడప, అన్నమయ్య జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కోనంపేట సర్పంచ్ మోతుకూరు లక్ష్మీనారాయణ, సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యవర్గ నిర్వహణ కార్యదర్శి పూలు కుంట సర్పంచ్ పూలుకుంట పార్థసారథి రెడ్డి, సర్పంచుల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పెమ్మాడపల్లి సర్పంచ్ పల్లపు వాసు, ఉమ్మడి కడప జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు మట్టి సర్పంచ్ సోమారపు నాగార్జునచారి, మద్దిరేవుల సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ , కాకులారం సర్పంచ్ మల్ రె డ్డి ,దప్పేపల్లి సర్పంచ్ కేశవయ్య, లక్కిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ చద్రయుడు, కుర్నూతల సర్పంచ్ వెంకటరమణ, మాజీ జెడ్పిటిసి మోహన్ రెడ్డి, బి ఎర్రగుడి సర్పంచ్ రెడ్డయ్య, పాలెం గొల్లపల్లి మాజీ సర్పంచ్ రామచంద్ర, తదితర సర్పంచులు పాల్గొన్నారు.

# ఘనంగా చమర్తి జగన్మోహన్ రాజు జన్మదిన వేడుకలు





రాజంపేట.అక్టోబర్. 21(తరణం ప్రతినిధి)అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు జన్మదిన వేడుకలు ఆదివారం రాజంపేట పట్టణం పట్నంతో పాటు అన్ని మండలాలలో కూటమి పార్టీలకు చెందిన నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున టిడిపి జనసేన బిజెపి నాయకులు జగన్మోహన్రాజు అభిమానులు బంధువులు హాజరై శాలువాలతో పూలమాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన వేడుకలకు పెద్ద ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు తరలిరావడంతో రాజంపేట ఎల్ఐసి కార్యాలయం సమీపంలో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ కార్యాలయం కిటకిటలాడింది. జన్మదిన వేడుకలకు హాజరైన వారందరికీ జగన్ మోహన్ రాజు విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట టిడిపి నాయకులు కొమరా నరసయ్య, పలుకూరు భాస్కర్, సుబ్బరాయుడు, పాండురాజు, అనసూయమ్మ, ప్రతాప్ రాజు, డిఆర్ఎల్ మనీ , గన్నె సుబ్బ నరసయ్య నాయుడు, అత్తిరాల సుబ్రమణ్య నాయుడు, నందలూరు మండల అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య సిద్ధవటం మండల అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి ఒంటిమిట్ట మండల అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి సుండుపల్లి మండల అధ్యక్షులు రెడ్డప్ప, జిల్లాలోని పలు శాఖలకు సంబంధించిన అధికారులు అనధికారులు కూటమి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల ధైర్యం, నిబద్ధత, అంకితభావాల తోనే సురక్షితమైన సమాజం

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి
### శాంతి భద్రతల పరిరక్షణలో అమరులైన పోలీసులందరికీ జోహార్లు...
### జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు



అన్నమయ్య అక్టోబర్ 21( తరణం బ్యూరో)పోలీసు అమరవీరుల ధైర్యం నిబద్ధత అంకిత భావాల వలన సురక్షితమైన సమాజం నిర్మించబడిందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు.పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా సోమవారం ఉదయం జిల్లా పోలీసు పెరేడ్ మైదానంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అమరులైన పోలీసు వీరులకు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, ఘనంగా నివాళులను అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ....ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమర వీరుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, 1959 అక్టోబర్ 21 న లడఖ్ సరిహద్దులో కాపలాగా ఉన్న పదిమంది సీఆర్పీయఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి తమ ప్రాణాలు అర్పించారని, వారి ధైర్యాన్ని త్యాగాన్ని స్మరించుకోవడానికి, యూనిఫామ్ ధరించి, దేశానికి సేవ చేస్తున్న వారి సేవలను గుర్తించుకోవడానికి అక్టోబర్ 21 న పోలీసు సంస్మరణ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. పోలీసు సంస్మరణ దినోత్సవం కేవలం మనం కోల్పోయిన పోలీసులకు సంతాపం తెలిపే రోజు మాత్రమే కాదని సమాజంలోని ప్రజలకు తమ ప్రాణాల కంటే ఎక్కువగా భద్రత కల్పించే వారి ధైర్యానికి, నిబద్ధతకు, అంకితభావానికి సెల్యూట్ చేసే రోజు కూడా అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. నిజంగా నిస్వార్థంగా ఉండడం, ఆపద వచ్చినప్పుడు ధైర్యంగా నిలబడడం, గౌరవంగా సేవ చేయడం అంటే ఏమిటో వారు మనకు చూపించారని, వారి నిర్విరామ కృషి వల్లనే మనం మన స్వేచ్ఛ, భద్రత జీవన విధానాన్ని ఆస్వాదించగలుగుతున్నామని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలన్నారు -19 పై పోరాడుతున్న సమయంలో పోలీస్ వారు లేని సమాజాన్ని మనం ఊహించలేమని, ఆ సమయంలో వారు చేసిన నిర్విరామ కృషికి జోహార్లు తెలిపారు. 1999 లో నక్సల్స్ చేతిలో హతమైన ఉమేష్ చంద్ర, ఐపిఎస్, గ్రేహౌండ్స్ ఫోర్సు ను ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించిన కె ఎస్.వ్యాస్, 2008 లో జరిగిన 26/11 ముంబై అటాక్స్ లో ప్రాణాలు కోల్పోయిన అశోక్ కాంటే లాంటి వాళ్ళు చూపించిన ధైర్య సాహసాలు మనందరికీ ఎల్లప్పుడూ స్ఫూర్తి దాయకమన్నారు. పోలీసు అమరవీరులు చేసిన త్యాగాలు వెలకట్టలేనివి అన్నారు.వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. వారి త్యాగాలను మరచిపోకూడదని, వారి అంకితభావం రాబోయే తరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండేలా చూసుకోవాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేసారు. జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ.... పోలీసు అమరవీరుల త్యాగనిరతికి ప్రతి సంవత్సరము అక్టోబరు 21వ తేదీన పోలీసు అమరవీరుల దినముగా పరిగణిస్తున్నామన్నారు. దేశభద్రత కోసం పగలనక, రేయనక, విధినిర్వహణలో ఉన్న కానిస్టేబుళ్ళు, అధికారులు విధులను విజయవంతంగా నిర్వహించడంలో భాగంగా వారు తమ ప్రాణ త్యాగాలను, సేవలను సింహావలోకనం చేసుకుంటూ సేవల అర్థాన్ని పరమార్థాన్ని గుర్తిస్తూ కొనియాడుట మనందరి కర్తవ్యము అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా విధి నిర్వహణలో పోలీసుల వీరమరణాల సంఖ్య ప్రతి ఏడాది పెరుగుతూనే ఉందని, అయినప్పటికీ ధైర్యంతో పోలీసులు ముందుకు దూసుకుపోతూనే ఉన్నామని, ఉగ్రవాదం, తీవ్రవాదం, కరుడుగట్టిన మతోన్మాదం మితిమీరిపోతున్న ప్రస్తుత తరుణంలో పోలీసు వృత్తి ప్రాణాలతో చెలగాటం అని తెలిసి కూడా వాటిని లెక్కచేయక ప్రజాసేవలో నిమగ్నం అవుతున్నామన్నారు. అనేక క్లిష్ట పరిస్థితులలో అనగా అగ్నిప్రమాదాలు, తుఫాన్ (సైక్లోన్)లు సంభవించు సందర్భాలలో పోలీసుల పాత్ర చాలా ఉందని, ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కోవిడ్ మహమ్మారి నుంచి ప్రజలను కాపాడే క్రమంలో పోలీసులు ఫ్రంట్ లైన్ వారియర్స్ గా ఉన్నారన్నారు. ఈ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లాలో పనిచేస్తున్న పోలీసులను కోరేది ఏమంటే మనమందరం కష్టపడి ప్రజా రక్షణలో నిమగ్నమై ప్రజల యొక్క ఆస్తులను, వారి ప్రాణాలను కాపాడుతూ... వారికి అవసరమైనప్పుడు మనము ఉన్నాము అని వారికి భరోసా ఇచ్చినప్పుడే, అమరులైన పోలీసులకు నివాళి అర్పించినట్లు అవుతుందన్నారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలు కోల్పోయి అమరులైన పోలీసులు అందరికీ జోహార్లు తెలిపారు.అనంతరం పోలీసు అమరవీరుల కుటుంబాలకు కుట్టు మిషన్లు, సైకిళ్లు, తదితర వస్తువులను జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ అందించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్, రాయచోటి ఆర్డిఓ రంగస్వామిలు పాల్గొని అమరవీరులకు ఘన నివాళి అర్పించారు.

# అర్జీదారుల సమస్యలను అర్జీదారుడు సంతృప్తిచెందేలా వేగవంతంగా పరిష్కరించండి

## -ఇంఛార్జి జిల్లా కలెక్టర్ అదితి సింగ్



కడప, అక్టోబర్,21 (తరణం బ్యూరో) : జిల్లా లోని సుదూర ప్రాంతాల నుండి తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వస్తారని అర్జీదారుల సమస్యలను అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఇంఛార్జి జిల్లా కలెక్టర్ అదితి సింగ్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశ హాల్లో.. ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇంఛార్జి జిల్లా కలెక్టర్ అదితి సింగ్తో పాటు డి ఆర్ ఓ గంగాధర్ గౌడ్, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, ఐసిడిఎస్ పిడి శ్రీలక్ష్మి, ..లు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఇంఛార్జి జిల్లా కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ.... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్నికడప నగరానికి చెందిన సోహైల్ వైఎస్ ఆర్ కాలనీ నందు వీధి దీపాల సమస్యను పరిష్కారం కొరకు చర్యలు తీసుకోవాలని కోరారు.కమలాపురం మండలం చదిపిరాళ్ల గ్రామానికి చెందిన ఆర్. లక్ష్మీదేవమ్మ చదిపిరాళ్ల గ్రామాం నందు సర్వే నెం. 538 లో గత 30 సంవత్సరాల నుండి తన ఆధీనంలో ఉన్న భూమిని ఇతరులు తమ పేరుపై ఆన్లైన్ చేసుకున్నారని తగు చర్యలు తీసుకొని తన భూమి ఇప్పించాలని విన్నవించారు.కడప నగరం సింగపూర్ టౌన్ షిప్ ప్రాంతానికి చెందిన బండి రాఘవ రెడ్డి ఎయిర్ టెల్ టవర్ కొరకు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# విలేకరిపై అనుచిత వ్యాఖ్యలు బెదిరించిన వారి పై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి కలెక్టర్ కి వినతి పత్రం అందజేత



రాయచోటి అక్టోబర్ 21( తరుణం ప్రతినిధి) అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలం తెలుగు జర్నలిస్ట్ ఫారం సభ్యులు చుండుపల్లి పాత్రికేయులు న్యాయం దిన పత్రిక విలేకరిపై అనుచిత వాక్యాలు చేసి బెదిరింపులు చర్యలకు పాల్పడిన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు కి, జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ కి తెలుగు జర్నలిజం ఫారం తరపున వినతి పత్రాన్ని అందజేశారు.పాత్రికేయులు తెలియజేస్తూ శనివారం తెల్లవారుజామున అక్రమంగా మట్టి రవాణా చేస్తున్న క్రమంలో మా న్యాయం దినపత్రిక జర్నలిస్ట్ కి మట్టి తోలుతున్న ట్రాక్టర్లు ఎండిఓ ఆఫీస్ సమీపంలో ఎదురుపడగా ఆ ట్రాక్టర్లను ఫోటో తీసి పత్రిక వాట్సఅప్ గ్రూపులో పోస్ట్ చేసినందుకు అక్రమ మట్టి ఎత్తుతున్న జెసిపి ఓనర్ వెంకటేష్ ఉదయం ఫోన్ చేసి నీ కథ చూస్తానంటు, అలాగే నిన్ను ఊర్లో తిరిగి నేనంటూ బెదిరించాడు. ఈ కారణంగా బెదిరించిన సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి మరియు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ స్పందిస్తూ విలేకరుల విలేకరిపై జరిగిన బెదిరింపు దానిపై విచారం వ్యక్తం చేస్తూ ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చూస్తామని, ఇంకా పైన ఎవరైనా మీకు బెదిరింపు చర్యలకు పాల్పడితే వెంటనే తెలియజేయాలని అలాంటి విషయాల పైన తక్షణం స్పందిస్తామని, ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకోవడానికి వెనకాడబోమని పాత్రికేయులకు తెలిపారు.

# పోలీసుల సేవలు అజరామరం,స్ఫూర్తిదాయకం

## పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమం శ్రద్ధాంజలి ఘటించిన 6వ జిల్లా అదనపు న్యాయమూర్తి షేక్ ఇంతియాజ్ అహమద్ జిల్లా ఇంచార్జ్ కలెక్టర్.అదితి సింగ్ జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు





కడప అక్టోబర్ 21 (తరణం క్రైమ్ రిపోర్టర్) శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం విధుల్లో ఉండే పోలీసు అధికారులు, సిబ్బంది సేవలు వెలకట్టలేనివని 6వ జిల్లా అదనపు న్యాయమూర్తి . శ్రీ షేక్ ఇంతియాజ్ అహమద్ కొనియాడారు. సమాజానికి వెన్నెముక లాంటి పోలీసులు లేకపోతే అరాచక శక్తులు విజృంభిస్తాయన్నారు. ప్రజల ధన,మాన,ప్రాణాల ను రక్షించే క్రమంలో ప్రాణాలు సైతం అర్పించారని, ప్రాణ త్యాగం చేసిన అమరులైన పోలీసులకు నివాళి అర్పించారు. సోమవారం నగరంలోని పోలీసు పెరేడ్ మైదానంలో నిర్వహించిన స్మృతి పెరేడ్ కు 6వ జిల్లా అదనపు న్యాయమూర్తి షేక్ ఇంతియాజ్ అహమద్ జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ .అదితి సింగ్, జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు తో పాటు, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్.అదితి సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు అమరవీరుల స్థూపం వద్ద 6వ జిల్లా అదనపు న్యాయమూర్తి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ , ఎస్.పిపుష్పగుచ్ఛాలుంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ .అదితి సింగ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పాలనా వ్యవస్థలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమైనదన్నారు. సమాజంలో ప్రజల మాన, ప్రాణ, ధన ఆస్తులను కాపాడుతూ శాంతి భద్రతలను పరిరక్షిస్తూ, తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి ప్రజల కోసం, రాష్ట్రం కోసం, దేశం కోసం శ్రమిస్తున్నారని కొనియాడారు. జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ అక్టోబర్ 21 న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని, 1959 అక్టోబర్ 21 న లడఖ్ లో హాట్ స్ప్రింగ్స్ వద్ద పది మంది సి.ఆర్.పి.ఎఫ్ జవానులను అక్రమంగా భారత దేశ భూభాగంలోకి వచ్చిన చైనా దేశపు దళాలు బలిగొన్నాయని తెలిపారు. అమర వీరులైన వారి ప్రాణ త్యాగాన్ని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం గా జరుపుకుంటున్నామని వివరించారు. సమాజంలో అందరూ పండుగలు, ఉత్సవాలు, ఊరేగింపులో తమ భార్య పిల్లలతో సంతోషంగా ఉంటే, మరోవైపు అదే సమయంలో పోలీసులు ఆ సంతోషాలకు దూరంగా వారి కుటుంబాలకు దూరంగా ఉంది పగలనక, రాత్రనక విధుల్లో నిమగ్నమై ఉంటారని జిల్లా ఎస్.పి తెలిపారు. నిస్వార్థంగా నీతి, న్యాయం, ధర్మం అంటూ విద్యుక్త ధర్మాన్ని నిర్వహిస్తున్నారన్నారు. ఏడాది కాలంలో దేశంలో 216 మంది, రాష్ట్రం నుండి ఇద్దరు, పోలీస్ సిబ్బంది ప్రాణత్యాగం చేశారన్నారు. జిల్లాలో 17 మంది సిబ్బంది వివిధ కారణాలతో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. వారు అందించిన సేవలకు పోలీసు శాఖ ఎప్పటికి రుణపడి ఉంటుందన్నారు. వారి కుటుంబ సభ్యులకు పోలీసు శాఖ తరపున ధన్యవాదాలు తెలిపారు. పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో భాగంగా జిల్లా లో విధినిర్వహణలో అమరులైన పోలీసు, హెూమ్ గార్డుల కుటుంబ సభ్యులకు జ్ఞాపికలు అందచేశారు. వారి కుటుంబ యోగక్షేమాలను జిల్లా ఎస్.పి అడిగి తెలుసుకున్నారు. ఎప్పుడు ఎలాంటి సమస్య ఎదురైనా అండగా ఉంటామని, ఎప్పుడైనా తమను సంప్రదించవచ్చున్నారు.ఛాయా చిత్ర ప్రదర్శనను ప్రారంభించి తిలకించిన. 6వ జిల్లా అదనపు న్యాయమూర్తి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం లో భాగంగా పెరేడ్ గ్రౌండ్ లో జిల్లా పోలీసు శాఖ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు, సాధించిన విజయాలకు సంబంధించిన ఛాయా చిత్రాలతో కూడిన ప్రదర్శనను ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్.పి శ్రీ వి.హర్షవర్ధన్ రాజు ఐ.పి.ఎస్ గారు దగ్గరుండి ఒక్కో ఛాయా చిత్రంకు సంబంధించి వివరాలను విశదీకరించారు.లిపోలీసులు వినియోగించే ఆయుధాల ప్రదర్శన 'ఓపెన్ హౌస్' ను తిలకించిన 6వ జిల్లా అదనపు న్యాయమూర్తి గారు, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పోలీసులు వినియోగించే ఆయుధాలు, సామాగ్రి ప్రదర్శన 'ఓపెన్ హౌస్' ఏర్పాటు చేశారు. బాంబుడిస్పోజబుల్ టీం, ఫింగర్ ప్రింట్, పోలీసు కంట్రోల్ రూమ్, కమ్యూనికేషన్స్,, ఆయుధాల %-% విడి భాగాల సమాచారం గురించి ( ఎకె 47 , విల్ పిస్టల్, గ్లో 17, కార్బన్ , ఇన్సాస్ రైఫిల్, గ్యాస్ గన్, గ్రేనేడ్, ఫోరెన్సిక్ , ఆర్ ఎఫ్ ఎస్ ఎల్ తదితర విషయాల గురించి జిల్లా ఎస్.పి వివరించారు. బాడీ వర్న్ కెమెరాలు, డ్రోన్ కెమెరా, వి. హెచ్. ఎఫ్ సెట్, రోబో డ్రెస్, లాక్డ హౌస్ మానిటరింగ్ సిస్టమ్, ను ప్రదర్శనలో ఉంచారు. బాంబ్ డిస్పో జల్ టీం వినియోగించే డీప్ సెర్చ్ మెటల్ డిటెక్టర్ ( డి.ఎస్ ఎండి), టెలిస్కోప్ మ్యానిపులేటర్, రిమోట్ వైర్ కట్టర్ లను ప్రదర్శనలో ఉంచారు.ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన పోలీసు జాగిలాలు రూబీ, లూసీ, దయానా:ప్రదర్శనలో నేర పరిశోధనలో ఉపయోగించే డాగ్ స్క్వాడ్ బృందంలో ఇటీవల నూతనంగా చేరిన దయానా, రూబీ లతో పాటు లూసీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు జాగిలాల గురించి వివరించారు. నేర పరిశోధనలో, వి.ఐ.పి ల రక్షణలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు.కార్యక్రమంలో అదనపు ఎస్.పి(అడ్మిన్) కె.ప్రకాష్ బాబు, ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య, ఏ.ఆర్ డి.ఎస్.పి మురళీధర్, కడప డి.ఎస్.పి ఏ.వెంకటేశ్వర్లు, పులివెందుల డి.ఎస్.పి మురళి నాయక్, మైదుకూరు డి.ఎస్.పి రాజేంద్ర ప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ హేమ కుమార్, ఆర్.ఐ లు ఆనంద్, వీరేష్, శ్రీశైల రెడ్డి, శివరాముడు, టైటస్, ఆర్.ఎస్.ఐ లు, నగరంలోని సి.ఐ లు, ఎస్.ఐ లు, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, విధి నిర్వహణలో అమరులైన పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఇంఛార్జి జిల్లా కలెక్టర్ అదితి సింగ్ ను అభినందించిన ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అధికారులు





కడప- అక్టోబర్,21 (తరణం బ్యూరో) :- జిల్లాకు విచ్చేసిన ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అధికారులు ఇంఛార్జి జిల్లా కలెక్టర్ అదితి సింగ్ ను మర్యాదపూర్వకంగా సోమవారం పిజిఆర్ఎస్ హాల్ నందు కలిశారు. ఈ సందర్భంగా ఇండియన్ ఎయిర్ ఫోర్స్ నందు ఉద్యోగ అవకాశాల పై యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు జిల్లా కు విచ్చేసిన ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అధికారులు నాన్ కమిషన్డ్ ఆఫీసర్స్ ఎన్. సందీప్, సురేంద్ర సింగ్ లు ఇంచార్జి జిల్లా కలెక్టర్ అదితి సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఇండియన్ ఎయిర్ ఫోర్స్"ల్ కిట్ ను అందజేసి పోస్టర్ ను ఇంచార్జి జిల్లా కలెక్టర్ అదితి సింగ్ చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. తదుపరిఇండియన్ ఎయిర్ ఫోర్స్ అధికారులు నాన్ కమిషన్డ్ ఆఫీసర్స్ ఎన్. సందీప్, సురేంద్ర సింగ్ లు ఉదయం అన్నమయ్య ఇంగునీరింగ్ కళాశాల నందు, మధ్యాహ్నం ఎస్ కె ఆర్ అండ్ ఎస్ కె ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ నందు ఉద్యోగ అవకాశాల పై యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అధికారులు నాన్ కమిషన్డ్ ఆఫీసర్స్ ఎన్. సందీప్, సురేంద్ర సింగ్ లతో పాటు జిల్లా ఉపాధి అధికారి ఎం. సురేష్ కుమార్, నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి శ్రీమణికంఠ, స్టెప్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సాంఘిక సంక్షేమ హాస్టల్ , చిల్డ్రన్ హెూమ్, ఓల్డ్ ఏజ్ హెూమ్ లు తనిఖీ

## -జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్





కడప అక్టోబర్ 21 ( తరణం ప్రతినిధి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశానుసారంగా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీదేవి సూచనల మేరకు గౌరవ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్ వైయస్సార్ కడప జిల్లాలోని సాంఘిక సంక్షేమ హాస్టల్ , చిల్డ్రన్ హెూమ్, ఓల్డ్ ఏజ్ హెూమ్ లు తనిఖీ చేశారు.నంది మండలం లోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహము, చింతకొమ్మదిన్నె మండలం ప్రకాశం పల్లెలో గల ఆశా నిలయం ప్రత్యేక స్కూల్, బాలురు , బాలికలు, చెన్నూరు మండలం ఉప్పరపల్లి లో గల మెర్సీ హెూం కరుణాలయం ను, వల్లూరు నందుగల కృపా ఓల్డ్ ఏజ్ హెూమ్ ను చెన్నూరులో గల సాంఘిక సంక్షేమ బాలుర వసతిగృహమును తనిఖీ చేశారు , వంటశాలను, వసతి గదులను, డైనింగ్ హాలును, స్టోర్ రూమ్ , పరిసరాలను పరిశీలించారు , తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, మొదలు అంశాలను వివరించారు, ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్, కడప, నిర్వాహకులు పాల్గొన్నారు .

# గ్రామ సభలను సద్వినియోగం చేసుకోండి



ఒంటిమిట్ట అక్టోబరు 21 తరణం విలేఖరి హౌ గత వైసిపి ప్రభుత్వం లో భూములపై భూ సర్వే నిర్వహించామని ఏవైనా అభ్యంతరాలు ఉంటే దర్జీపల్లి, నారాయణరాజు పేట లలో నిర్వహించే గ్రామ సభలను గ్రామస్తుల సద్వినియోగం చేసుకోవాలని కొండవీటి మండల తహసీల్దారు రవణమ్మ అన్నారు. సభలు నిర్వహించే సమయం లో భూ సర్వేలపై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 37/1342-2-3, CHALAMAREDDY PALLI , THILAKNAGAR, RAMANJANEYAPURAM, POST,KADAPA, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT EDITOR OFFICE 37/1342-2- 3 CHALAMAREDDY PALLI , THILAKNAGAR, RAMANJAYANEPURAM,POST,KADAPA, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email : tharanamkvsm@gmail.com.